తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :253 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 27 శుక్రవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690



ఇండియాలో కూటమి భగ్గుమన్న
## విభేదాలు
ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?

న్యూఢిల్లీ, డిసెంబర్ 26 తెలుగు వెలుగు:

ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో

వివరాలు 2 లో

# మాజీ ప్రధాని మన్మోహన్ కన్నుమూత





ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి
ఆర్థికమంత్రిగా, ప్రధానిగా కీలక భూమిక
పలువురు ప్రముఖుల సంతాపం

న్యూఢిల్లీ,డిసెంబర్26తెలుగు వెలుగు:

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గురువారం రాత్రి 9:15 నిమిషాలకు మన్మోహన్ చనిపోయినట్లు ప్రకటించారు. అంతకముందు మన్మోహన్ అస్వస్థతకు గురి కాగానే రాత్రి 8 గంటలకు ఎయిమ్స్‌కు తరలించి అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలారు. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన..

వివరాలు 2 లో

తమిళనాడులో అదుపుతప్పిన
## శాంతిభద్రతలు
డిఎంకెను గద్దె దించే వరకు చెప్పులు ధరించను

రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై భీష్మ ప్రతిజ్ఞ

కోయంబత్తూర్,డిసెంబర్26తెలుగు వెలుగు:



తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నాయూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై అత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పిపోయాయని, దీనికి అధికార డీఎంకే ప్రభుత్వమే కారణమని భాజపా విమర్శలు గుప్పిస్తోంది.

వివరాలు 2 లో

శాంతిభద్రతల్లో రాజీపడే
## ప్రసక్తే లేదు
అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే

బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేదే లేదు : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 26 తెలుగు వెలుగు:

శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అభిమానులను నియంత్రించాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపై బౌన్సర్లపై విషయంలో సీరియస్‌గా ఉంటామన్నారు.

వివరాలు 2 లో



సినిమా వాళ్ళను బెదరించే
## ప్రయత్నం
సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,డిసెంబర్26తెలుగు వెలుగు:



సినిమా వాళ్లను భయపెట్టి సీఎం మంచి చేసుకోకూడదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తోందని అన్నారు. గురుకులాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను సీఎం పరామర్శించిన సందర్భాలు లేవు. రాష్ట్రంలో ఓ సర్పంచి ఆత్మహత్య చేసుకుంటే..

వివరాలు 2 లో



గ్రూప్ -1అభ్యర్థులకు
## తెలంగాణ హైకోర్టు షాక్

హైదరాబాద్,డిసెంబర్26తెలుగు వెలుగు:

గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై హైకోర్టును గ్రూప్-1 అభ్యర్థులు ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇప్పటికే గ్రూప్-1 పరీక్షలు పూర్తి అయ్యాయి. దీంతో రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

కాంగ్రెస్ ప్రభుత్వం
## డైవర్షన్ పాలిటిక్స్
కేసులతో భయపెట్టలేరని విమర్శలు

ఇచ్చిన హామీలపై శ్రద్ద పెట్టాలన్న వేముల

నిజామాబాద్,డిసెంబర్26తెలుగు వెలుగు:



వివరాలు 2 లో

ప్రమాదంలో
## మహాత్మాగాంధీ వారసత్వం
పరోక్షంగా బిజెపి, ఆర్ఎస్ఎస్‌లపై సోనియా ధ్వజం

రాజ్యాంగ సంస్థలను గుప్పట్లో పెట్టుకున్నారన్న ఖర్గే

బెళగావిలో సిడబ్ల్యూసి సమావేశాలు ప్రారంభం

బెంగళూరు,డిసెంబర్26తెలుగు వెలుగు:

వివరాలు 2 లో



తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి !

కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఇడిలను బలోపేతం చేయడంతో పాటు నిజాయితీగా పనిచేసే సంస్థలుగా తీర్చిదిద్దాల్సి ఉంది. మెరికలైన అధికారులను వీటికి కేటాయించాలి. ఎలాంటి కేసునైనా ఛేదించి ఫలితం చూపేలా తయారు చేయాలి. దేశంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిం చాల్సి అవసరం ఉంది. కానీ ఇప్పుడు రాజకీయ పార్టీలకు ఇడి, సిబిఐలు అంటే భయం లేకుండా పోయాయి. వీటి సమర్థతపై ఉన్న అనుమానాలే దీనికి కారణమని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాల్సి ఉంది. కేవలం రాజకీయ కక్ష తీర్చుకునేందుకు వీటిని ఉపయోగి స్తున్నారన్న ఆరోపణల నుంచి బయటపడాలి. ఇప్పటివరకు ఏ ఒక్క కేసులోనూ నిగ్గు తేల్చిన దాఖలాలు లేవు. మద్యం కేసు కావచ్చు..ఇతర అవినీతి కేసులు కావచ్చూ..ఏవీ ముందకు సాగడం లేదు. అంతెందుకు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఆరేళ్లయినా నిగ్గు తేల్చలేదు. అందుకే దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పెంచేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఇకపోతే ఢిల్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ విమర్శలకు పదను పెడుతున్నారు. బిజెపికి కేజ్రీవాల్ సవాళ్లు విసురుతున్నారు. ఇదే క్రమంలో ఢిల్లీ సిఎం అతిషిపైనా కేసులు తప్పకపోవచ్చన్న ప్రకటన చేశారు. బిజెపి కేసులతో లొంగదీసుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. నిజానికి బిజెపి ముందు ఇప్పుడు ఢిల్లీ ఎన్నికలు తప్ప మరో ఎన్నిక లేదని చెప్పాలి. ఢిల్లీలో మరోమారు అధికారం కోసం కేజ్రీవాల్ చెమటోడుస్తున్నారు. అయితే గతంతో పోలిస్తే అంత సులభంగా విజయం దక్కక పోవచ్చు. ఆప్‌కు చెందిన అనేకులు పార్టీని వీడి బిజెపిలో చేరారు. అయితే రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్, కెసిఆర్ విషయంలో మాత్రం బిజెపి ఎందుకనో వెనకడుగు వేసింది. ఈ ఇద్దరిపైనా అవినీతి ఆరోపణలు చేసినా, పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పటికీ బిఆర్ఎస్‌తో లోపాయకారి అవగాహన ఉందన్న ప్రచారం ఉంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టడంతో పాటు, తెలంగాణలో ఓ ప్రాంతీయ పార్టీ అవసరం ఉందని బిజెపి గుర్తించివుంటుంది. అందుకే బిఆర్ఎస్ అవినీతిపై మాట్లాడినా పెద్దగా పట్టించుకోవడం లేదు. కవిత విసయంలో కూడా కేసు పెద్దగా బలంగా లేదన్న వాదనలు ఉన్నాయి. ఈ కేసులో కేజ్రీవాల్, కవితలు ఇద్దరూ బెయిల్‌పై బయలకు వచ్చారు. అందుకే గత కెస్ ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయడంలేదని అంటున్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలో విపక్షాలపై అదేపనిగా కేసులు పెట్టడంతో ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోందని ఇండియా కూటమి బాహాటంగానే విమర్శిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగ పరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కేసుల్లో ఇరికించినా ఆయన మళ్లీ అధికారం చేపట్టగలిగారు. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడిని ఉపయోగించి కేసులు పెడుతున్నారని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించే వారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయినా, భయపడుతున్నారంటే ఇతర దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణం. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది.

తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది. దర్యాప్తు సంస్థలకు స్వయం ప్రతిపత్తి మాత్రమే దీనికి పరిష్కారం. ఇలా చేయడం వల్ల నిజంగానే తప్పులు చేసిన వారి భరతం పట్టవచ్చు.

# మాజీ ప్రధాని మన్మోహన్ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి

ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు.మన్మోహన్ సింగ్ సెప్టెంబర్ 26, 1932లో అప్పటి అవిభక్త భారతదేశంలోని ప్రస్తుత పాకిస్తాన్ పంజాబ్ లోని గాహ్‌లో జన్మించారు. ఆక్స్‌ఫర్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందారు. ప్లానింగ్ కమిషన్ చీఫ్‌గా, ఎకనామిక్ అడ్వైజర్‌గా భారత ప్రభుత్వంలో కీలక పదవుల్లో పనిచేశారు. 1991లో అప్పటి పీవీ నరసింహారావు ఆయనను తన మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా తీసుకున్నారు. భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన వ్యక్తిగా, సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తిగా మన్మోసింగ్ ఘనత వహించారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ హయాంలో పదేళ్లపాటు భారత ప్రధానిగా పనిచేశారు. ఈ సంవత్సరం ప్రారంభంలో రాజ్యసభ నుంచి పదవీ విరమణ చేశారు. 33 సంవత్సరాల తర్వాత ఎగువ సభలో తన రాజకీయ ప్రస్థానాన్ని ముగించారు. పీవీ.నరసింహారావు నేతృత్వంలోని ప్రభుత్వంలో జూన్ 1991లో ఆర్థిక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అస్సాం నుంచి ఎగువ సభలో ఐదు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించారు. 2019లో రాజస్థాన్‌కు మారారు. పార్లమెంటులో పెద్ద నోట్ల రద్దును మన్మోహన్ సింగ్ వ్యతిరేకించారు. దీన్ని 'వ్యవస్థీకృత దోపిడీ మరియు చట్టబద్ధమైన దోపిడీ'గా మన్మోహన్ అభివర్ణించారు.మన్మోహన్ మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ, ప్రియాంక, రాబర్ట్ వాద్రా, సిఎంరేవంత్ రెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు. ఆయన దేశానికి సేసిన సేవలను కొనియాడారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్

మొదటిపేజీ తరువాయి

ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని, రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయే తప్ప ఏ రంగం పైనా శ్రద్ధ చూపడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు సినీ హీరో అల్లు అర్జున్ మీద ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతు భరోసా రాక, రుణమాఫీ రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తున్నందుకే రేవంత్ సర్కారు అక్రమంగా కేసులు పెట్టిస్తున్నదని వేముల మండిపడ్డారు. కేసులతో తమ గొంతు నొక్కలేరని స్పష్టం చేశారు.కేటీఆర్‌పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని గురువారం విమర్శించారు. ఈ రకమైన కాంగ్రెస్ దుశ్చర్యలు బీఆర్ఎస్ నేతల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయలేవని స్పష్టం చేశారు. కేటీఆర్ అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వణుకు పుడుతున్నదని, ప్రజా సమస్యలపై ఆయన సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేధిస్తున్నదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం దబాయింపు ధోరణితో అక్రమ కేసులు పెడుతున్నదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పోరాడుతాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యవాదులు అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించాలని ÷ూజకీయంగా ఎదుర్కోలేని కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని బనాయిస్తున్న కేసులను ప్రజలు గమనిస్తున్నారు. అసెంబ్లీలో చర్చకు ధైర్యం చేయలేని ముఖ్యమంత్రి.. క్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూడడం రాజకీయ అమాయకత్వం తప్ప మరొకటి కాదు. కేసీఆర్ సైనికులం, తెలంగాణ ఉద్యమ పోరాటం నుంచి పుట్టుకొచ్చిన మమ్మల్ని మీ చిల్లర వ్యూహాలు భయపెట్టలేవు. పోరాటం మాకు కొత్త కాదు. అక్రమ కేసులతో గొంతు నొక్కలేరని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా హామీలు అమలుచేయలేక ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను మళ్లించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని అన్నారు.

# తమిళనాడులో అదుపుతప్పిన శాంతిభద్రతలు

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై భీష్మ ప్రతిజ్ఞ చేశారు. డీఎంకే అధికారం కోల్పోయేంత వరకు తాను పాదరక్షలు ధరించబోనని ప్రతినబూనారు. గురువారం కోయంబత్తూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ డీఎంకే ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. డీఎంకే ప్రభుత్వాన్ని గ్దదెదించే వరకు నేను పాదరక్షలు ధరించను. చెప్పులు లేకుండానే నడుస్తా. ఎన్నికల్లో విజయం సాధించడానికి ఎప్పటిలాగే డబ్బులు ఎరగా చూపం. రూపాయి కూడా పంచకుండా ఎన్నికలకు వెళ్తాం. ఎన్నికల్లో విజయం సాధించేంత వరకు చెప్పులు ధరించను' అని అన్నామలై అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో చెడు అంతమైపోవాలని కోరుతూ కోయంబత్తూరులోని తన నివాసంలో ఆరు కొరడా దెబ్బలు భరించి... మురుగున్‌కు మొక్కు చెల్లించుకుంటానని అన్నారు. రాష్ట్రంలోని ఆరు మురుగన్ క్షేతాలను దర్శించుకునేందుకు 48 గంటలపాటు ఉపవాస దీక్ష చేపడతానన్నారు. మరోవైపు అన్నా యూనివర్సిటీకి చెందిన బాధిత విద్యార్థిని ఫిర్యాదుకు సంబంధించిన 'ఎఫ్ఐఆర్'ను లీక్ చేయడంపై అన్నామలై మండిపడ్డారు. ఆమె వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లేలా పోలీసు అధికారుల తీరు ఉందని విమర్శించారు. లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడు జ్ఞానశేఖరన్‌పై రౌడీషీట్ తెరవలేదని, డీఎంకేతో అతడికున్న సంబంధాలే అందుకు కారణమని ఆరోపించారు. పక్కా ప్రణాళిక ప్రకారం కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# ఇండియాలో కూటమి భగ్గుమన్న విభేదాలు

మొదటిపేజీ తరువాయి

ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

# శాంతిభద్రతల్లో రాజీపడే ప్రసక్తే లేదు

మొదటిపేజీ తరువాయి

టికెట్ల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. అసెంబ్లీలో చేసిన ప్రకటనకే కట్టుబడి ఉంటామన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరిశ్రమ అభివృద్ధికి, ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని చెప్పారు. మహిళల భద్రత, డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో చొరవ చూపాలన్నారు. టెంపుల్, ఎకో టూరిజం ప్రమోట్ చేయాలని సూచించారు. పెట్టుబడుల విషయంలోనూ సినీ పరిశ్రమ సహకరించాలన్నారు. అన్ని అనుమతులుఉంటేనే సినీ ఇంవెంట్లు నిర్వహించుకోవాలని తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలన్నారు. ఒక మహిళ ప్రాణం పోవడంతోనే సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నదని చెప్పారు. ఎవరిపై ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టలేదన్నారు.

# సినిమా వాళ్ళను బెదరించే ప్రయత్నం

మొదటిపేజీ తరువాయి

అందుకు కారణమైన సీఎం తమ్ముడిని ఎందుకు అరెస్టు చేయలేదు? చట్టం అందరికీ సమానమన్న సీఎం.. వాళ్ల తమ్ముడిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను గురువారం భారాస నేతలు పరామర్శించారు. ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వివేకానంద, బండారు లక్ష్మారెడ్డి, సీనియర్ నేతలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నవీన్ రావు తదితరులు ఆసుపత్రికి చేరుకుని బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు కిమ్స్ డాక్టర్లు చెప్పారు. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇమ్మని కేసీఆర్ ఆదేశించారు. మృతిచెందిన రేవతి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాం.

# ప్రమాదంలో మహాత్మాగాంధీ వారసత్వం

మొదటిపేజీ తరువాయి

మహాత్మాగాంధీ వారసత్వం ముప్పులో ఉందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ ఈ రోజు అన్నారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న వారు, వారికి మద్దతు ఇచ్చే సంస్థల నుంచి మహాత్మా గాంధీ వారసత్వం ముప్పును ఎదుర్కొంటోందని అన్నారు. పరోక్షంగా బీజేపీ, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌పై సోనియా గాంధీ దాడి చేశారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో గాంధీ సిద్ధాంతాలు, సంస్థలు దాడులకు గురవుతున్నాయని అన్నారు. ఈ శక్తుల్ని ఎదుర్కోవడానికి మన సంకల్పాన్ని పునరుద్ధరించడం తమ పార్టీ పవిత్ర కర్తవ్యమని ఆమె చెప్పారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలు కర్ణాటక బెలగావిలో జరుగుతోంది. శతాబ్దం క్రితం ఇదే వేదికగా మహాత్మాగాంధీ కాంగ్రెస్‌కి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి అనారోగ్య కారణాల వల్ల సోనియా గాంధీ హాజరుకాలేదు. ఈ సందర్భంగా లిఖితపూర్వక ప్రకటనలో రాజ్యాంగ విలువలు, గాంధీ ఆశయాలను పరిరక్షించడం పార్టీ కర్తవ్యమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ బెలగావిలో కాంగ్రెస్ అధ్యక్షుడవ్వడం పార్టీకి, స్వాతంత్య్ర ఉద్యమానికి మలుపు అని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు. స్వాతంత్యం÷-ర కోసం ఎలాంటి పోరాటం చేయని సంస్థలు మహాత్మా గాంధీని తీవ్రంగా వ్యతిరేకించాయని, ఒక విషతుల్యమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశాయని, వీటి వల్లే ఆయన హత్య జరిగిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న వారి వల్ల గాంధీ ఘటన ప్రమాదంలో పడిందని అన్నారు. న్యూఢిల్లీలో అధికారంలో ఉన్నవారు, వారి సిద్ధాంతాలు, సంస్థల నుంచి మహాత్ముడి వారసత్వానికి ముప్పు ఉందని చెప్పారు. ఇదే వేదిక నుంచి భాజపాపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగపరమైన సంస్థలను తమ గుప్పిట్లో ఉంచుకునేందుకు ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. 'జవహర్‌లాల్ నెహ్రూ, గాంధీ సిద్ధాంతాలు, బీఆర్ అంబేడ్కర్ గౌరవం కోసం చివరి శ్వాస వరకు మేమంతా పోరాడుతాం. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగపరమైన సంస్థలను భాజపా తన గుప్పిట్లో పెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం క్రమంగా సన్నగిల్లుతోంది. ఈసీ నిష్పాక్షికతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల నియమావళిలో మార్పుల ద్వారా కేంద్రం ఏం చేయాలను కుంటోంది..?' అని ఖర్గే ప్రశ్నించారు. వచ్చే ఏడాదిలో పార్టీలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేస్తామని మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఎన్నికల్లో నెగ్గేందుకు అవసరమైన నైపుణ్యాలతో పార్టీని మరింత బలంగా సన్నద్ధం చేస్తాం. కేవలం శ్రమిస్తే మాత్రమే సరిపోదు. సమయానుకూలంగా వ్యూహాలు ఉండాలి. ఒక నిర్దిష్ట మార్గం అవసరం. కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వాలి' అని పేర్కొన్నారు. కాగా.. బెళగావిలో 'నవ సత్యాగ్రహ్ బైఠక్' (సీడబ్ల్యూసీ సమావేశం) ప్రారంభమైంది. జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ఖర్గే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, జైరాం రమేశ్, సిద్ధరామయ్య, డీకే శివకుమార్, భూపిందర్ హుడా, రాజీవ్ శుక్లా తదితరులు హాజరయ్యారు.

# అటకెక్కిన ఆరు గ్యారంటీలు : కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 26 తెలుగు వెలుగు:**



ఆరు గ్యారంటీలు ప్రకటించి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను కూడా అటకెక్కించారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతిలెత్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్ ను వెంటనే విడుదల చేయాలి. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతికి చరమగీతం పాడాలి. బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు.. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# రూ.79 వేలకు చేరువలో బంగారం..!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

దేశ రాజధాని ఢిల్లీలో గురువారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.250 పెరిగి రూ.78,850లకు చేరుకున్నది. మంగళవారం తులం బంగారం ధర రూ.78,600 వద్ద స్థిర పడింది. మరోవైపు కిలో వెండి ధర వరుసగా మూడో సెషన్ లోనూ రూ.300 వృద్ధి చెంది రూ.90,800లకు చేరుకుంది. మంగళవారం కిలో వెండి ధర రూ.90,500 వద్ద ముగిసింది. ఇక గురువారం 99.5 శాతం స్వచ్ఛత గత బంగారం తులం ధర రూ.250 పెరిగి రూ.78,450లకు చేరుకుంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ బంగారం తులం ధర రూ.442 వృద్ధితో రూ.76,712 వద్ద స్థిర పడింది. మార్చి వెండి డెలివరీ కిలో ధర రూ.343 పెరిగి రూ.89,669లకు చేరుకున్నది. అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్ లో ఔన్స్ బంగారం ధర 9.10 డాలర్లు పుంజుకుని 2664.60 డాలర్లకు చేరుకున్నది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 30.34 డాలర్లు పలికింది.

# భగాయత్‌లో భూబకాసూరిడి మరో కబ్జా..!

## హెచ్ఎండీఏ స్థలంలో మడిగెల నిర్మించి అద్దెల దందా

**ఖాళీ స్థలాన్ని మార్బుల్ షాపుకిచ్చి వసూళ్ల పర్వం**

**కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి ఫిర్యాదుతో వెలుగులోకి**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఉప్పల్ భగాయత్‌లోని హెచ్ఎండీఏ లే అవుట్‌లో భూ బకాసూరిడి దందాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మొన్న కమ్యూనిటీహాల్ స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మాణం చేసి నెలకు రూ.లక్షల కిరాయి వసూళ్లు చేస్తుండటంతో ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చిన మాట తెలిసిందే. వెంటనే ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు స్పంధించి ఆ షెడ్డుకు తాళం వేసి సీజ్ చేశారు.

**మిగిలిన ప్లాట్లను మింగేస్తూ..**

భగాయత్ అసోసియేషన్ ముసుగులో భూ బకాసూరుడు హెచ్ఎండీఏ లే అవుట్‌లోని మిగిలిన ప్లాట్లకు ఎసరు పెట్టాడు. లే అవుట్‌లో ఒక చోటా 2218 గజాల స్థలంలో 1000 గజాలను అధికారులు ఒకరికి రిజిస్ట్రేషన్ చేశారు. దీనిలో నుంచి మరో వ్యక్తికి మరో 300 గజాలు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వగా మరో 918 గజాల స్థలం అలాగే మిగిలి ఉంది. దీనిని భూబకాసూరుడు దర్జాగా మింగేశాడు. రోడ్డువైపుకు మడిగెలను నిర్మించి అద్దెలకు ఇచ్చుకున్నాడు. లోపల ఉన్న ఖాళీ స్థలాన్ని మార్బుల్ షాపుకు అద్దెకు ఇచ్చాడు. ఈ దందా 6 సంవత్సరాలుగా సాగుతుంది.

**డీసీకి ఫిర్యాదు చేసిన రజితాపరమేశ్వర్‌రెడ్డి**

భగాయత్ లే అవుట్‌లో ఖాళీ స్థలాల ఆక్రమణ, మడిగెల నిర్మాణం, అద్దెల దందాపై గురువారం ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితాపరమేశ్వర్‌రెడ్డి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు. హెచ్ఎండీఏ లే అవుట్‌లో ఖాళీ స్థలాలను కాపాడాలని కోరారు. భూ ఆక్రమార్కుడిపై చట్టపరమైన చర్యలు



తీసుకోవాలన్నారు. క్రిమినల్ కేసులను బుక్ చేయాలన్నారు. వెంటనే ఆక్రమణలను తొలగించాలన్నారు. ఖాళీ స్థలాలను కాపాడాలని సూచించారు.

# పాలేరు డివిజన్ ప్లీనంను విజయవంతం చేయండి:

## సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్...

**కూసుమంచి తెలుగు వెలుగు ప్రతినిధి**

ఈనెల 29న సిపిఎం పాలేరు డివిజన్ విస్తృత స్థాయి సమావేశం(ప్లినం) విజయవంతం చేయాలని సిపిఎం పాలే డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ...ఈనెల 29,ఉదయం 10 గంటలకు సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి పార్టీ డివిజన్, మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు, మరియు ముఖ్యులు హాజరు కావాలని, ఈ సమావేశం లో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ పాల్గొంటారని తెలియజేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి ఇంతవరకు చేయలేదని ప్రభుత్వం వెంటనే ఆయా బ్యాంకులో ,సొసైటీల పరిధిలో రూ .2.లక్షల రైతు రుణమాఫీని వెంటనే మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.యడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, షేక్. బషీరుద్దీన్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి ,బిక్కసాని గంగాధర్, కర్ణబాబు,గన్య నాయక్, వెంకటేశ్వరరావు, విజయ, మండల కమిటీ సభ్యులు రాధాకృష్ణ, శ్రీను, వెంగళరావు, నరసింహారావు, ఉపేందర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు




# మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రజా ప్రభుత్వం ఇది...

**అర్హులకు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తాం..**

**డిజిటల్ హెల్త్ కార్డు, రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతిమాట, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే తిరుతామన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.గురువారం రోజున గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట ఎస్సీ కాలనీ నందు అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు డివిజన్ లలో ప్రతి వార్డులలో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ ల నిర్మాణం పనులు చెప్పాదుతామని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. మంజూరు చేసిన పనులను నిర్ణత సమయంలో పూర్తి నాణ్యత ప్రమాణాలు అమలు చేస్తున్నామన్నారు.అనంతరం దేవన్నపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాల నందు ఎస్డిఎఫ్ నిధుల నుంచి సుమారు 4లక్షల 60వేల రూపాయల వ్యయంతో నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు దేవన్నపేట గ్రామంలో అనారోగ్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) కి దరఖాస్తు చేసుకోగా వచ్చిన 6 మంది లబ్ధిదారులకు సుమారు 2 లక్షల 13 వేల రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు..అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు.. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మరియు సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ





బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గుగులోతు దివ్య రాజు నాయక్, డివిజన్ అధ్యక్షుడు అయ్యల రాంరెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల పవన్ కళ్యాణ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలేపాక అశోక్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# జగిత్యాల మహిళకు మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు :

**తెలుగు వెలుగు/ జగిత్యాల:**

మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మద్ది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల డిసెంబర్ 24 న హైద్రాబాద్ లోని హెచ్ఐసీసీ నోవాటెల్ హొటల్ లో మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు ప్రజెంటేషన్ భాగంగా జగిత్యాల పట్టణానికి చెందిన సామాజికవేత్త బీరెల్లి స్వప్న కి ఉమెన్ టాప్ 20లో 15 వ స్థానం దక్కిందనీ తెలిపారు. ఇందుకుగాను మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మద్ది ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రాండ్ ప్రోగ్రాంలో ఇమ్మద్ది శివ కుమార్ చేతిలో మీదుగా మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ బీరెల్లి స్వప్న అవార్డు అందుకున్నారు. జగిత్యాల చెందిన పలువురు ప్రముఖులు బీరెల్లి స్వప్న ను అభినందించారు. ఈ సంధర్భంగా బీరెల్లి స్వప్న మాట్లాడుతూ తనకు మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు అందించినందుకు మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మద్ది ఫౌండేషన్ కు ధన్యావాదాలు తెలిపారు.




# బిఆర్ఎస్ పార్టీ కార్యాకర్తల పలు కుటుంబాలను పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 26**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామ ఎంపీటీసీ లక్ష్మీబాయి పుడ్లీక్ గారిని మరియు వాసర్ గ్రామానికి చెందిన విట్టల్ రావు మరియు కిషన్ నాయక్ తాండ కు చెందిన దేవి సింగ్ గార్లకు అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని గురువారం రోజున వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచ్ శివాజీ, మాజీ ఎంపీటీసీ పుడ్లీజ్, నాయకులు రఫీ, శివాజీ రావు, జైపాల్, దేవి సింగ్, బాపటేల్, పోలీస్ పటేల్ శివాజీ, అంతు పటేల్, తదితరులు ఉన్నారు.





# నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన మహానేత దివంగత వంగవీటి మోహన రంగా...

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన ప్రజా నాయకుడు దివంగత నేత వంగవీటి మోహన రంగా అని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు కొనియాడారు. వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టెంపుల్ బస్ స్టాప్ లో గల వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా మైనంపల్లి హనుమంత రావు మాట్లాడుతూ నాయకుడంటే నమ్మిన వారికి, ప్రజలకు కష్ట, సుఖాలలో వెన్నంటి ఉన్నవారే నాయకులని ఆ కోవలో దివంగత నాయకుడు వంగవీటి మోహన రంగా ముందు వరుసలో ఉంటారన్నారు.బడుగు బలహీన వర్గాల నాయకున్ని ప్రజలు అభిమానులు నాయకులు ఎప్పటికీ మరువరనీ సూర్యచంద్రులు ఉన్నంత వరకు వంగవీటి మోహన రంగా ప్రజల్లో నిలిచి ఉంటారన్నారు. వంగవీటి మోహన రంగా రాజకీయ జీవితం పేద ప్రజల అభ్యున్నతికి, పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు కృషి చేశారని కొనియాడారు. వంగవీటి మోహన రంగా ధైర్యానికి, సాహసానికి నిలువెత్తు సాక్ష్యం అన్నారు. ఈ తరం నాయకులు వంగవీటి మోహన రంగాను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు బి బ్లాకు అధ్యక్షులు తూము వేణు, కమిటీ సభ్యులు భరత్, ఎల్ రాజా,డి రంగారావు, గంధం రాజు, ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, రేష్మ, నితీష్ గౌడ్, గిరి నాయుడు, శ్రీధర్ చారి, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మబండలో వంగవీటి మోహన్రంగా వర్ధంతి వేడుకలు....

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

సామాజిక ఉద్యమ వీరుడు, రాజకీయ దురంధరుడు దివంగత నేత వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలోని వంగవీటి రంగా విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి కూకట్పల్లి జనసేన పార్టీ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే ఎం.ప్రేమ కుమార్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా కాలనీలోని పేదలకు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ రంగా కేవలం ఒక సామాజికవర్గానికి చెందిన నేత మాత్రమే కాదని, బడుగు బలహీన వర్గాల వెన్నంటి ఉండి వారికి అండగా నిలిచారని తెలిపారు. పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన గొప్ప వ్యక్తిని అని వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, భాస్కర్, కె.శంకర్, పోశెట్టిగౌడ్, సత్యనారాయణ, మధు, దొరబాబు, రాంబాబు, చక్రవర్తి, ప్రసాద్, టి.కృష్ణ, శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం సభ్యులు, వంగవీటి రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నా

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 26**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామానికి చెందిన పోలీస్ పటేల్ బాప్ పటేల్ గారి మరియు కిషన్ నాయక్ తాండ చెందిన బన్సీలాల్ నూతనంగా నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచ్ శివాజీ, మాజీ ఎంపీటీసీ పుండ్లిక్ నాయకులు రఫీ, శివాజీ రావు, జైపాల్, దేవి సింగ్, బాపటేల్, పోలీస్ పటేల్ శివాజీ, అంతు పటేల్ తదితరులు ఉన్నారు.



# తిరుమల తిరుపతి దేవస్థానం..

## స్వామివారి సేవలో హుజురాబాద్ వాస్తవ్యులు..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 26**

తిరుమల తిరుపతి దేవస్థానం.. స్వామివారి సేవలో భాగంగా..కరీంనగర్ జిల్లా హుజురాబాద్ వాస్తవ్యులు సమ్మక్క సారక్క పూజారి బోరగాల అజయ్,శ్రీపతి మహేష్, శ్రీపతి శ్రావణ్, సొల్లు మోహన్ రాజ్, పంజాల కృష్ణ,ప్రతాప్ శ్రీనివాసు,తిరుమలలో పలు సేవల లో ఈనెల23 నుండి 29వరకు..అన్నదాన కార్యక్రమం, స్వామివారి ఆలయ ప్రాంగణంలో,. కళ్యాణకట్టు, మొదలగు సేవ కార్యక్రమంలో పాల్గొనున్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్వామివారి సేవలో పాల్గొనడం పూర్వజన్మ పుణ్యమని ఇలాంటి అవకాశం మాకు దక్కడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.. వారి కుటుంబ సభ్యులు హుజురాబాద్ ప్రాంత ప్రజలు తిరుమల దేవస్థానంలో పలు సేవా కార్యక్రమంలో పాల్గొన్న పట్ల హర్షం వ్యక్తం చేశారు..



# వివాహ వేడుకలో పాల్గొన్న

## డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 26**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల గ్రామానికి చెందిన సంజీవ రెడ్డి గారి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా సంజీవరెడ్డి కీ కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారితో కుర్తె శ్రీనివాస్ రెడ్డి.పాండురంగ రెడ్డి. రామకృష్ణ రెడ్డి. రాంరెడ్డి . నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

శంకరంపేట్ మండలం ఉత్తులుర్ గ్రామ మాజీ సర్పంచ్ లచ్చ గౌడ్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుమారుడు గ్రామ తాజా మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు యాధులా, మాజీ ఎంపీటీసీ దత్తు, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కిషన్ సెట్ గ్రామ పార్టీ అధ్యక్షులు దుర్గేష్ నాయకులు రాజా గౌడ్, మైబుబ్,గోపాల్, మాణిక్యం, జీవయ్య, రవీందర్ గౌడ్, రవి తదితరులు ఉన్నారు.





# రివైండ్ : వైసీపీ పునాదులు పెకిలించేసిన 2024

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కాలం చాలా బలమైనది. చాలా భయంకరరమైనది కూడా. ముఖ్యంగా తిరుగులేదని విర్రవీరే నియంత్రాలకు కాలమే వారి ప్లేస్ వారికి చూపిస్తుంది. 2024 అలాంటి బలమైన కాలాన్ని కొంత మంది నియంతలకు మళ్లీ చూపించింది. 30 ఏళ్ల పాటు తానేనని విర్రవీగిన జగన్ రెడ్డికి కనీసం ప్రతిపక్ష హోదా లేకుండా చేసింది 2024 ఏడాది. జూన్ నెల వచ్చే వరకూ వైసీపీ, జగన్ గాల్లోనే ఉంటారు. పోలింగ్ ముగియగానే లండన్ వెళ్లారు. అక్కడా ఆయనేదో పై నుంచి దిగి వచ్చారని మోకాళ్ల మీద నిలబడి దండాలు పెట్టేసీన్లు ఏర్పాటు చేసుకున్నారు. కానీ జూన్ మూడో తేదీన జగన్‌ది, వైసీపీ బలుపు కాదని కేవలం వాపేనని తేలిపోయింది. ఆ రోజు వాపు తగ్గిపోవడంతో అథ:పాతాళానికి పడిపోయారు. ఈ ఏడాది ఆరంభర్గానికే జగన్ రెడ్డికి తనుకు ఘోరమైన ఫలితాలు రాబోతున్నాయన్న సంకేతాలు చూశారు. అంతకు రెండు నెలల ముందు జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘోరపరాజయాలతోనే ఆయనకు తర్వాత పీడకలు రావడండ ఖాయమని తేలిపోయింది. కానీ మా ఓటర్లు వేరే ఏ అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి అందర్నీ మభ్య పెట్టే ప్రయత్నం చేయడంతో ఇంకా ఎక్కువ తప్పిదం జరిగింది. ఈ ఏడాది ఆరంభం నుంచి ప్రారంభమైన జగన్ కష్టాలు విజయవాడలో చిన్న రాయితో కొట్టారని చేసిన రాజకీయం నవ్వుల పాలయింది. పోలింగ్ రోజున విధ్వంసం సృష్టించి ఏదో చేద్దామనుకున్నారు కానీ అదీ తేడా కొట్టింది. చివరికి ప్రతిపక్ష హోదా కూడా రానంత ఘోరంగా ఓడిపోయారు. ఓడిపోయిన తర్వాత ఆయన నాలుగో వారం నుంచే.. ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమయిందని పాట అందుకున్నారు. అది అలా కొనసాగుతోంది. మరో వైపు ఐదేళ్ల పాలనలో చేసిన నిర్వాకాల ప్రతిఫలం ఆ పార్టీ నేతలు అనుభవిస్తున్నారు. సీనియర్లు ఎవరూ బయటకు రావడంతో చాలా మంది పారిపోయారు. అంబటి రాంబాబు ఒక్కడే బయట కనిపిసతున్నారు. పార్టీని వీడియో నేతల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఎవరూ ఆగడం లేదు. సీనియర్లు సైలెంట్ గా ఉంటున్నారు. దీంతో పార్టీ ఉన్నా యాక్టివ్ గా ఉండటం లేదు. ఎమ్మెల్సీలు, రాజ్యసభ ఎంపీలు రాజీనామా బాటలో ఉన్నారు. జగన్ రెడ్డి మర్చిపోవాలనుకున్న ఏడాది .. టైం ఏదైనా ఉందంటే అది 2024 మాత్రమే. ఎప్పుడూ మర్చిపోలేని పీడకలలను ఈ ఏడాది తీసుకు వచ్చిందని అనుకోవచ్చు. వైసీపీ పునాదులు పెకిలించేసిన 2024 కాలం చాలా బలమైనది. చాలా భయంకరరమైనది కూడా. ముఖ్యంగా తిరుగులేదని విర్రవీరే నియంత్రాలకు కాలమే వారి ప్లేస్ వారికి చూపిస్తుంది. 2024 అలాంటి బలమైన కాలాన్ని కొంత మంది నియంతలకు మళ్లీ చూపించింది. 30 ఏళ్ల పాటు తానేనని విర్రవీగిన జగన్ రెడ్డికి కనీసం ప్రతిపక్ష హోదా లేకుండా చేసింది 2024 ఏడాది. జూన్ నెల వచ్చే వరకూ వైసీపీ, జగన్ గాల్లోనే ఉంటారు. పోలింగ్ ముగియగానే లండన్ వెళ్లారు. అక్కడా ఆయనేదో పై నుంచి దిగి వచ్చారని మోకాళ్ల మీద నిలబడి దండాలు పెట్టేసీన్లు ఏర్పాటు చేసుకున్నారు. కానీ జూన్ మూడో తేదీన జగన్‌ది, వైసీపీ



బలుపు కాదని కేవలం వాపేనని తేలిపోయింది. ఆ రోజు వాపు తగ్గిపోవడంతో అథ:పాతాళానికి పడిపోయారు. ఈ ఏడాది ఆరంభర్గానికే జగన్ రెడ్డికి తనుకు ఘోరమైన ఫలితాలు రాబోతున్నాయన్న సంకేతాలు చూశారు. అంతకు రెండు నెలల ముందు జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘోరపరాజయాలతోనే ఆయనకు తర్వాత పీడకలు రావడండ ఖాయమని తేలిపోయింది. కానీ మా ఓటర్లు వేరే ఏ అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి అందర్నీ మభ్య పెట్టే ప్రయత్నం చేయడంతో ఇంకా ఎక్కువ తప్పిదం జరిగింది. ఈ ఏడాది ఆరంభం నుంచి ప్రారంభమైన జగన్ కష్టాలు విజయవాడలో చిన్న రాయితో కొట్టారని చేసిన రాజకీయం నవ్వుల పాలయింది. పోలింగ్ రోజున విధ్వంసం సృష్టించి ఏదో చేద్దామనుకున్నారు కానీ అదీ తేడా కొట్టింది. చివరికి ప్రతిపక్ష హోదా కూడా రానంత ఘోరంగా ఓడిపోయారు. ఓడిపోయిన తర్వాత ఆయన నాలుగో వారం నుంచే.. ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమయిందని పాట అందుకున్నారు. అది అలా కొనసాగుతోంది. మరో వైపు ఐదేళ్ల పాలనలో చేసిన నిర్వాకాల ప్రతిఫలం ఆ పార్టీ నేతలు అనుభవిస్తున్నారు. సీనియర్లు ఎవరూ బయటకు రావడంతో చాలా మంది పారిపోయారు. అంబటి రాంబాబు ఒక్కడే బయట కనిపిసతున్నారు. పార్టీని వీడియో నేతల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఎవరూ ఆగడం లేదు. సీనియర్లు సైలెంట్ గా ఉంటున్నారు. దీంతో పార్టీ ఉన్నా యాక్టివ్ గా ఉండటం లేదు. ఎమ్మెల్సీలు, రాజ్యసభ ఎంపీలు రాజీనామా బాటలో ఉన్నారు. జగన్ రెడ్డి మర్చిపోవాలనుకున్న ఏడాది .. టైం ఏదైనా ఉందంటే అది 2024 మాత్రమే. ఎప్పుడూ మర్చిపోలేని పీడకలలను ఈ ఏడాది తీసుకు వచ్చిందని అనుకోవచ్చు.

# కెపిహెచ్బి కాలనీలో ఘనంగా వంగవీటి మోహనరంగ వర్ధంతి వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి సందర్భంగా రాధా రంగ మిత్రమండలి కూకట్ పల్లి కాపు సంఘ సభ్యులు మరియు అధ్యక్షుడు మోటే పల్లి భరత్ కుమార్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని దివంగత నేత వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా బడుగు బలహీన వర్గాల కొరకు మరియు ప్రజా సమస్యల కొరకు పోరాడి తన ప్రాణాలు సైతం అర్పించిన మహా నాయకుడని, రంగాని ఆదర్శంగా తీసుకొని మనం అందరము పేద ప్రజలకు సేవ చేసే మార్గంలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు వివిధ పార్టీ నాయకులు , కాలనీవాసులు, రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# దివంగత నేత వంగవీటి మోహన రంగా సేవలు చిరస్మరణీయం...

## కెపిహెచ్బిలో వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

దివంగత నేత వంగవీటి మోహన రంగా సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు పేర్కొన్నారు. వంగవీటి మోహన రంగా వర్ధంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మైనంపల్లి హనుమంత రావు మాట్లాడుతూ మోహన్ రంగా సేవలు చిరస్మరణీయమని బడుగు బలహీన వర్గాల నాయకున్ని ప్రజలు అభిమానులు నాయకులు ఎప్పటికీ మరువరనీ సూర్యచంద్రులు ఉన్నంత వరకు వంగవీటి మోహన రంగా ప్రజల్లో నిలిచి ఉంటారన్నారు. రాజకీయ జీవితం పేద ప్రజల అభ్యున్నతికి, పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు కృషి చేశారని ధైర్యానికి, సాహసానికి నిలువెత్తు సాక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కుప్పిశెట్టి దినేష్ కుమార్, కెపిహెచ్బి కాలనీ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, తెలంగాణ బాడీబిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ కపిల్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట శ్రీనివాస్ గౌడ్, రేష్మ తదితరులు పాల్గొన్నారు.



# గుంతల మయమైన రోడ్డుకు మరమ్మతులు చేయాలి.

## ఎన్ వి రాకేష్ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నేత డిమాండ్.

## మాస్ లైన్ ఆధ్వర్యంలో మర్రిగూడెం ప్రాంతంలో రాస్తారోకో

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఖమ్మం-ఇల్లందు రూట్లో పాత లింగాల క్రాస్ రోడ్డు నుండి మర్రిగూడెం గ్రామ వరకు ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వి రాకేష్ ప్రభుత్వాన్ని ఆర్అండ్‌బీ అధికారులను డిమాండ్ చేశారు.కామేపల్లి మండల పరిధిలో ఉన్న ప్రధాన రహదారి రోడ్డుకు మరమ్మతులు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో గుంతల మయమైన మర్రిగూడెం ప్రాంతంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ఖమ్మం-ఇల్లందు ప్రధాన రహదారి కామేపల్లి మండలంలో ఉన్న పండితపురం నుండి లింగాల మర్రిగూడెం తాళ్ల గూడెం కామేపల్లి క్రాస్ రోడ్డు వరకు రోడ్డు గుంతలమయంగా మారి ప్రయాణం నరకంగా మారుతోందన్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారన్నారు.రహదారి గుంతలతో మారడంతో ప్రతి రోజు వందలాదిగా నడిచే బస్సులు లారీలు ఆటోలు మొరాయిస్తూ మెకానిక్‌ల చుట్టూ తిరగాల్సివస్తోందన్నారు. ప్రయాణికులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు.పాత లింగాల క్రాస్ రోడ్ నుంచి మర్రిగూడెం గ్రామం ఊరు బయట వరకు మొత్తం ధ్వంసమై రాకపోకలకు అంతరాయ కలుగుతున్నా కనీసం తట్టెడు మట్టిపోసి బాగుచేసింది లేదన్నారు. రోడ్డుకు మరమ్మతులు చేయలేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండలం నాయకులు చల్ల రాజు స్థానికులు రాయల వెంకన్న రాయల నాగేశ్వరరావు యజ్ఞేష్ మహేష్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంగేజ్మెంట్ వేడుకలో పాల్గొన్న

## డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 26**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల నాగూర్ బి గ్రామ ఆప్తుడు కాశినాథ్ పాటిల్ మాజీ ఎంపీటీసీ గారి కుతురి ఎంగేజ్మెంట్ వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా కాశినాథ్ పాటిల్ గారి కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారితో దామ నాగన్న మాజీ ఎంపీపీ. పర్శురామ్.సంతోష్ .కుర్తె శ్రీనివాస్ రెడ్డి. లక్ష్మణ్ నాయక్.విఠల్ రెడ్డి. మస్తాన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# వివాహ వేడుకల్లో పాల్గొన్న

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 26**

నారాయణఖేడ్ మండలం జి హుక్రాన గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బాలకృష్ణ గారి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్, మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షత్కర్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు రాములు,విఠల్, కాశీనాథ్, జైపాల్, శ్రీను తదితరులు ఉన్నారు.



# సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ ఐదవ వర్ధంతి ...

## ఘనంగా వేడుకలు నిర్వహించిన శివరామ్ మిత్రమండలి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ ఐదవవర్ధంతి సందర్భంగా శివరామ్ మిత్ర మండలి వారి ఆధ్వర్యంలో మయూరి లేఅవుట్ ఆశ్రయ ఓల్డ్ ఏజ్ హోమ్ లో అనాధ పిల్లల వృద్ధులకు శివరాం మిత్రమండలి ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించి పండ్లు పంపిణీ కార్యక్రమం చిన్నపిల్లలకు పాలు పంపిణీ చేయటం జరిగినది.ఈ సందర్భంగా శివరామ్ మిత్రమండలి మిత్రబృందం మాట్లాడుతూ మా మిత్రుడు సీనియర్ జర్నలిస్టు శివరామ్ అకాల మరణం పొంది మా మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరమని వారిని మేము చాలా మిస్ అవుతున్నామన్నారు. అన్నా అని పిలిస్తే నేనున్నానని మా వెంట నిలబడి మాకు సహాయ సహకారాలు అందిస్తూ ఎపుడూ చిరునవ్వుతో మమ్మల్ని పలకరించే శివ ఈరోజు మా మధ్య లేకపోవడం మాకు చాలా బాధాకరంగా ఉందని ఇప్పటికి ఐదు సంవత్సరాలు అయినా వారు ఇంకా మా కళ్ళముందే ఉన్నట్లు అనిపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారుఎక్కడ ఉన్నా ఆత్మ శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనసారా ప్రార్థిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటుపల్లి వేదిక్,శివరాం మిత్రమండలి అధ్యక్షుడు గుంటుపల్లి వంశీకృష్ణ,సోదరుడు శ్రీనివాస్,నేలపాటి కరుణాకర్,కోటపాటి రమేష్,సోమేపల్లి ఆదినారాయణ,మక్కెన వెంకట్రావు,అక్కినేని సుధాకర్,రాజాచౌదరి కాళపనేని, వెంకట్రావు కొమ్మినేని. తదితరులు వారు పాల్గొన్నారు.



# నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**కూసుమంచి తెలుగు వెలుగు డిసెంబర్ 26**

కూసుమంచి మండలం ముత్యాల గూడెం గ్రామానికి చెందిన తాటికొండ రామారావు (50 సంవత్సరాలు) అనే రైతు వ్యవసాయ పనులు నిమిత్తం విద్యుత్ మోటార్ పెట్టటానికి వెళ్లి కరెంట్ షాక్ తగిలి మరణించటం ముత్యాల గూడెం గ్రామంలో రైతాంగం విషాదం అలుపుకుంది విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ గారు డివిజన్ నాయకులు బషీర్ గారు రామారావు మృతదేహాన్ని ఇంటి వద్దకు వచ్చి సందర్శించి నివాళు లర్పించారు సంతాపాన్ని ప్రకటిస్తూ కామ్రేడ్ రమేష్ గారు నిత్యం రాత్రి పగళ్ళు వ్యవసాయ పనులు చేసి రామారావు విద్యుత్ ఘాతానికి గురికావడం చాలా బాధాకరమని ఇలా కరెంట్ షాక్కు గురై మరణించిన రైతులకు ప్రత్యేకమైనటువంటి నిధిని ఏర్పాటు చేసి వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు రామారావుకి సంతాపం తెలియజేసిన తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి గంగాధర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చిట్టూరి వెంకన్న గారు వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు తాళ్లూరు వెంకటేశ్వరరావు తిరుమలాయ పాలెం తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి తుళ్లూరి నాగేశ్వర రావు గారు సిపిఎం గ్రామ కమిటీ కార్యదర్శి సోమన బోయిన కృష్ణయ్య చేగమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శ్రీను సమీప బంధువు గ్రానైట్ వ్యాపారి చిట్టూరి నాగయ్య కమిషన్ వ్యాపారి చిట్టూరి బాంబు చిట్టూరి సీతారామయ్య నల్లబోతు శ్రీను ఊడుగు వెంకన్న మొదల గు బంధువులు మిత్రులు పూలు వేసి సంతాపాన్ని తెలియజేశారు



# పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు బాల సదనం మరియు శిశు గృహా నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు తనికి నిర్వహించటం జరిగినది.ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు.మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.





# ఘనంగా ముఖ్యమంత్రి ప్రధాన సలహా దారులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు....

## ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోసెస్ ఆనంద్ కుమార్.

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

మాజీ ఎమ్మెల్యే,తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ,రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారు (ప్రజా వ్యవహారాలు )వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకను వేం నరేందర్ రెడ్డి హనుమకొండ వారి నివాసం లో ఘనంగా నిర్వహించినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోసెస్ ఆనంద్ కుమార్ తెలిపారు,పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని గురువారం కేక్ కట్ చేసి మిఠాయి పంచుకొని సంబరాలు నిర్వహించే కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం లో పేదల బడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా ఉండి వారి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు అని అన్నారు,అంతటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు... ఈ కార్యక్రమం లో రాష్ట్ర,జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వేం నరేందర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# తాజ్ రెస్టారెంట్ వద్ద చేసిన నేరం

**మునిపల్లి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

నాడు ఫిర్యాది అబ్దుల్ వాజిద్ మరియు అతని స్నేహితులు కలిసి హైదరాబాద్ నుండి బసవ కళ్యాణ్ వెళ్ళుటకు రెడ్ కలర్ బ్రీజ కార్ లో వెళుతూ మార్గమధ్యలో అనగా మునిపల్లి మండలంలోని తాజ్ రెస్టారెంట్ హోటల్ వద్ద భోజనం చేయుటకు ఆగగా ఎవరు గుర్తు తెలియని దొంగలు కారులో ఉన్న పది లక్షల రూపాయలను దొంగలు తీసుకోపోయినారని పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇచ్చినారు. ఇట్టి కేసులో కొండాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి వెంకటేష్ మరియు మునిపల్లి ఎస్సై ఎం రాజేష్ నాయక్ మరియు అతని సిబ్బందితో సీసీ కెమెరాలు తనిఖీ చేసి దొంగలను గుర్తించినారు, అందులో మహ్మద్ అలీ ఖురేషి, అబ్దుల్ వహీద్, మొహమ్మద్ రహీం ఖాన్ఏ ఆదిల్ లు ఓల్డ్ సిటీ, హైదరాబాద్ గా గుర్తించి వారిని పట్టుకుని విచారించగా, బుదేరా తాజ్ రెస్టారెంట్ వద్ద చేసిన నేరం ను ఒప్పుకొని వారు దొంగలించిన, 10,00,000/- లను చూపించగా ఇద్దరు పంచుల సమక్షంలో అట్టి నగదును కొండాపూర్ సిఐ డి వెంకటేష్ సి చేసి నేరస్తులను రిమాండ్పై తరలించారు. ఇట్టి కేసును చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించుటకు రామకృష్ణ హెడ్ కానిస్టేబుల్ కొండాపూర్ పిఎస్, కానిస్టేబుళ్లు హనీఫ్, పాండు మరియు సునీల్ లను సత్తయ్య గౌడ్ , డి.ఎస్.పి సంగారెడ్డి అభినందించారు




# సమ సమాజం ఏర్పడిన రోజు పేదవాడికి న్యాయం

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి ప్రకాష్ రావు.

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)**

సదాశివపేట .....భారతదేశంలో సమ సమాజం ఏర్పడిన నాడే పేదవాడికి నిజమైన న్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి ప్రకాష్ రావు పేర్కొన్నారు భారత గడ్డపై సిపిఐ వందేళ్ళ ప్రస్థానంపై సదాశివపేట లొసభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పై విధంగా స్పందించారు 1925లో ఉత్తరప్రదేశ్లోని కాన్పుల్లో సిపిఐ పార్టీ ఏర్పడింది .అప్పటికే దేశంలో బ్రిటిష్ పాలన నడుస్తుంది ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని భగత్ సింగ్ లాంటి యువకులు ఒక జట్టుగా ఏర్పడి బ్రిటిష్ సైన్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసింది .దేశానికి స్వతంత్రం సిద్ధించింది అయితే అప్పటికే భూములన్నీ కొన్ని జమీందార్లు పట్వారి పటేల్ లాంటి పెత్తందారుల దగ్గరనే ఉండింది కమ్యూనిస్టు పార్టీ దున్నేవాడిదే భూమి అనే నిదానంతో దేశంలోని ప్రభుత్వంలోని లాక్కొని పేదలకు పేద ప్రజలకు పంపిణీ చేసింది అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో నైజాం ప్రభుత్వం నుండి దాదాపు పది లక్షల భూమి లాక్కొని పేదల పేదలకు పంపిణీ చేసింది అంతటి మాహత్తర్ చరిత్ర కలిగిన సీపీఐ పార్టీ ఈరోజు దేశంలో 99 సంవత్సరాలు పోటీ చేసుకొని 100వ సంవత్సరంలో అడుగుపెడుతున్న తరుణంలో ప్రజాపోరాటం లాభాలు పేదలకు న్యాయం జరగాలి అందుకే కమ్యూనిస్టు పార్టీ ఆదరించాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శిసయ్యద్ జలాల్ ఇన్ తాజుద్దీన్ షఫీ పి వినోద శంకరప్ప సాధకలే కే విష్ణువర్ధన్ రెడ్డి వీరేశం తదితరులు పాల్గొన్నారు





# అక్రమంగా అరెస్టు చేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్ ని వెంటనే విడుదల చేయాలి

## మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26 తెలుగు వెలుగు :**



బి ఆర్ స్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ అ ప్రజాస్వామికం కాంగ్రెస్ పాలనలో వారు ఇచ్చిన హామీలు నేరవేర్చాలని బి ఆర్ స్ పార్టీ తరపున ఎప్పటికప్పుడు ఎండగడుతున్నందుకే ఈ అక్రమ ఆరెస్ట్ ల?కుట్రపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి మోసం చేసినందుకు గాను ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేని ఈ కాంగ్రెస్ అణచివేయటం పనిగా పెట్టుకుంది.అక్రమ కేసులు చూపి ప్రతి పక్షం నాయకులని, అటు ప్రజలని బయపెట్టాలని ప్రయత్నాలు చేస్తుంది.మీ తాటకు చప్పుళ్ళకి బయపట్టేది లేదు.ర్రోళ్ల శ్రీనివాస్ ని వెంటనే విడుదల చెయ్యాలి.

# వివాహ వేడుకలో పాల్గొన్నా

## డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 26**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని దేవుని పల్లి గ్రామానికి చెందిన సంఘమేష్ తమ్ముడి గారి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా సంఘమేష్ కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారితో గంగాధర్ తుకారాం. సాయిలు ఎస్సి సెల్ మండల అధ్యక్షులు. శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ నేత. నాగరాజ్.. నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సిపిఐఎం శాఖ సభ్యులు బుర్ర రామారావు మాతృమూర్తి బుర్ర రాములమ్మ మృతి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూసుమంచి మండలం తురకగూడెం గ్రామంలో సిపిఐఎం శాఖ సభ్యులు బుర్ర రామారావు మాతృమూర్తి బుర్ర రాములమ్మ మృతి చెందారు సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు శీలం గురుమూర్తి మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్లూరి వెంకటేశ్వరరావు సిపిఎం గ్రామ నాయకులు పుసూలూరి. ఉపేందర్ రావు శాఖ సభ్యులు బంధుమిత్రులు పాల్గొని నివాళులర్పించారు



# కార్యకర్తను పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

పెద్ద శంకరంపేట్ మండలం మూసాపేట్ గ్రామానికి చెందిన బోయిని దుర్గయ్య కుమారుడు యాదగిరి ఇటీవల రోడ్డు ప్రమాదం జరగగా ఆ విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకునరు వారితోపాటు మండల తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు యాధుల్, మాజీ ఎంపీటీసీ దత్తు, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కిషన్ సెట్, నాయకులు కొమురయ్య, అశోక్, దేవయ్య, వెంకయ్య, రాజు, కృష్ణ తదితరులు ఉన్నారు.





## కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్స్ వద్ద తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా, కే పి హెచ్ బి కాలనీ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కే పి హెచ్ బి ఫేజ్-3 రమ్యా గ్రౌండ్ తెదేపా దిమ్మె వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి నందమూరి సుహాసిని విచ్చేసి మొదటగా స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్ ఆమెను శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం డివిజన్ లోని పలువురికి సభ్యత్వాలు అందజేసి, ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలని, ఇది ప్రతి కుటుంభానికి అవసరమని సుహాసిని సూచనలు చేశారు. అనంతరం కే పి హెచ్ బి రోడ్ నెం-1 లో పాస్టర్ జార్జ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్టమస్ వేడుకలలో నందమూరి సుహాసిని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు శివసత్యనారాయణ, చిరుమామిళ్ళ ఉమ, సుబ్బారావు, జాస్తి రమాదేవి, కాకర్ల గోపికృష్ణ, కొల్లూరి శ్రీనివాస్, మదన్మోహన్, అన్నే శాస్త్రి, ఆదిలక్ష్మి, సరళ, కర్నాటి కొండలరావు, రామకృష్ణ మొరంపూడి, శివ చౌదరి, ఆనందరావు, కిషోర్ కొర్రపాటి, వినయ్, పవన్, విక్రమ్, భాను తదితరులు పాల్గొన్నారు.




## 28న సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయాలని పోస్టర్ల ఆవిష్కరణ

### జిల్లా కార్యదర్శి వై మహేందర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26 తెలుగు వెలుగు:**

హైదరాబాదులోని డిసెంబర్ 28 నా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రెండు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం రోజు వికారాబాద్ లో పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై మహేందర్ మాట్లాడుతూ 2013లో వివిధ కారణాల రీత్యా విడిపోయిన న్యూ డెమోక్రసీ పార్టీలు నేడు విలీనం అవ్వాలనుకోవడం శుభ పరిణామం అన్నారు. దేశంలో మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో ప్రజలను అరిగోస పెడుతున్నారని, సామ్రాజ్యవాద కంపెనీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని, మతం పేరుతో చిచ్చు పెట్టి మనుషుల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తు ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు.రచయితలను,మేధావులను, కళాకారులను, హక్కుల నేతలను అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారని ఆవేదన చెందారు. ఇటువంటి పరిస్థితులలో దేశంలో ఉన్న విప్లవ పార్టీలన్నీ కలవాలని, ప్రజలందరిని సమీకృతం చెయ్యాలని కోరారు. అందులో భాగంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రెండు విప్లవ పార్టీలు డిసెంబర్ 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీనం అవుతున్నాయని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, రెండు న్యూ డెమోక్రసీ పార్టీల కార్యకర్తలు 28న జరిగే సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, ప్రభావతి, శ్రీకాంత్, గీత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## లతా బ్యూటీ అకాడమీ ప్రారంభించిన రవికుమార్

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ యువజన విభాగం మాజీ ప్రధాన కార్యదర్శి రవికుమార్ సతీమణి సోదరి శ్రీ లతా ఈరోజు సంగారెడ్డిలో లతా బ్యూటీ అకాడమీ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ గారు, జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలీస్ పటేల్ సంతోష్ కుమార్,సదశివాపేట కార్యనిర్వాహక అధ్యక్షులు అని శెట్టి జయప్రకాష్, జిల్లా యువజన విభాగం కార్యనిర్వహక అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ పాటిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, కూకట్పల్లి వీరశైవ లింగాయత్ సమాజం ఉపాధ్యక్షులు గంధం శ్రవణ్ కుమార్ , మహిళా అధ్యక్షురాలు అరుణ, ప్రధాన కార్యదర్శి శారద పాల్గొన్నారు




## బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఆకుల నరేందర్ నియామకం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఆకుల నరేందర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న వారిలో ఆకుల నరేందర్ ముదిరాజ్, పంజా రామచందర్ ముదిరాజ్, మురళీ ముదిరాజ్ తదితరులు ఉన్నారు. మొదట ఈ ముగ్గురిలో ఎవరినైనా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం కోసం ప్రయత్నాలు చేయగా ఎవరికీ సఖ్యత కుదరలేదు, చివరకు ఎన్నిక అనివార్యం అయింది. చివరకు పంజా రామచందర్ ముదిరాజ్, మురళీ ముదిరాజ్ మీద పోటీకి దిగగా ఎట్టకేలకు ఆకుల నరేందర్ ముదిరాజ్ విజయం సాధించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాలింగ్ రాము ముదిరాజ్ ను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా పి.రాజు, కోశాధికారిగా విజేందర్ కుమార్ నియమించబడ్డారు. మహిళా ముదిరాజ్ విభాగానికి అధ్యక్షురాలిగా కళకుంట్ల స్వాతి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుట్ట తులసి, ప్రధాన కార్యదర్శిగా మునగాల సోనిలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ముదిరాజ్ ల ఐక్యత సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. అందరినీ కలుపుకుంటూ సంఘం అభివృధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## వర్దన్నపేట జోనల్ స్థాయి అండర్ 16 కబడ్డీ క్రీడలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వర్దన్నపేట జోనల్ స్థాయి వర్దన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండలాల అండర్ 16 బాలురు, బాలికల కబడ్డీ క్రీడోత్సవాలను 29-12-2024 రోజున వర్దన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కీ.శే. డా. రవీందర్ రెడ్డి హాస్పిటల్ వెనకాల ఉన్న క్రీడా మైదానాన్ని పరిశీలించిన పిఈటి అసోసియేషన్ చైర్ పర్సన్ హసనోద్దీన్, కబడ్డీ జోనల్ స్థాయి అసోసియేషన్ ప్రెసిడెంట్ షాబీర్ అలీ, కబడ్డీ మండల స్థాయి ప్రెసిడెంట్ నాగేల్లి రవీందర్, వర్దన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, చీటూరి రాజు, సిలివేరు శ్రీధర్ యాదవ్, దుబ్బాక శివ, విలాసారపు వెంకట్, తూల్ల రవి, సూరారపు నిరంజన్ తదితరులు.



## దొంగలను పట్టుకున్న మునిపల్లి పోలీసులు

### అభినందించిన డి.ఎస్.పి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

16.12.2024 నాడు ఫిర్యాది అబ్దుల్ వాజిద్ మరియు అతని స్నేహితులు కలిసి హైదరాబాద్ నుండి బసవ కళ్యాణ్ వెళ్ళుటకు రెడ్ కలర్ బ్రీజ కార్ లో వెళుతూ మార్గమధ్యలో అనగా మునిపల్లి మండలంలోని తాజ్ రెస్టారెంట్ హొటల్ వద్ద భోజనం చేయుటకు ఆగగా ఎవరు గుర్తు తెలియని దొంగలు కారులో ఉన్న పది లక్షల రూపాయలను దొంగలు తీసుకోపోయినారని పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇచ్చినారు. ఇట్టి కేసులో కొండాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి వెంకటేష్ మరియు మునిపల్లి ఎస్సై ఎం రాజేష్ నాయక్ మరియు అతని సిబ్బందితో సీసీ కెమెరాలు తనిఖీ చేసి దొంగలను గుర్తించినారు, అందులో మహ్మద్ అలీ ఖురేషి, అబ్దుల్ వహీద్, మొహమ్మద్ రహీం ఖాన్ఏ ఆదిల్ లు ఓల్డ్ సిటీ, హైదరాబాద్ గా గుర్తించి వారిని పట్టుకుని విచారించగా, బుదేరా తాజ్ రెస్టారెంట్ వద్ద చేసిన నేరం ను ఒప్పుకొని వారు దొంగలించిన, 10,00,000/- లను చూపించగా ఇద్దరు పంచుల సమక్షంలో అట్టి నగదును కొండాపూర్ సిఐ డి వెంకటేష్ సి చేసి నేరస్తులను రిమాండ్కై తరలించారు. ఇట్టి కేసును చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించుటకు రామకృష్ణ హెడ్ కానిస్టేబుల్ కొండాపూర్ పిఎస్, కానిస్టేబుళ్లు హనీఫ్, పాండు మరియు సునీల్ లను శ్రీ సత్తయ్య గౌడ్ గారు, డి.ఎస్.పి సంగారెడ్డి అభినందించినారు.



## నారాయణఖేడ్ లో సీపీఐ 100వ వార్షికోత్సవ వేడుకలు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 26**

నారాయణఖేడ్ పట్టణంలో గురువారం రోజున సీపీఐ 100వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ.. 1925లో ఏర్పాటైన సీపీఐ ప్రతినిత్యం పేదల హక్కుల కోసం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దత్తు రెడ్డి, చిరంజీవి, అశోక్, సతీష్ , ప్రేమ్ కుమార్, బాలయ్య లక్ష్మయ్య తదితరులు సిపిఐ సభ్యులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి నుంచి రాష్ట్రం స్థాయికి వెలిన జట్లు:-

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

1: కిక్ బాక్సింగ్ - %+వీజదీ% స్పోర్ట్స్ కాంప్లెక్స్ గచ్చిబౌలి , 2: హాకీ - %+వీజదీ% స్పోర్ట్స్ కాంప్లెక్స్ గచ్చిబౌలి,3: టేబుల్ టెన్నిస్ - %ూదీ% స్టేడియం , 4: బాస్కెట్‌బాల్ - సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం %==% జిల్లా , 5: అత్యా పథ్య - సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం %==% జిల్లా , 6: వుషు - %ఖఎదీ=% ఇండోర్ స్టేడియం,7: ఫుట్‌బాల్ ( మహిళల ) - తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట,8: వాలీబాల్ - ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం, 9: హ్యాండ్‌బాల్ - %జీచీ% స్టేడియం హనుమకొండ,10: బ్యాడ్మింటన్ - %జీచీ% స్టేడియం హనుమకొండ,11: కబడ్డీ %ఱూా ఖఱఅ ఘ్ఙఎఅబఎ% మహబూబ్ నగర్ కిజట్లు మోతం 244 క్రీడాకారులు మరియు వారికి సంబందించిన నిర్వాహకులు వెళ్ళారు




## తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

### ఎక్స్ టిపిసిసి నెంబర్ ఎస్కే జానీ

**భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు తెలుగు వెలుగు బ్యూరో**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అనేక మంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ టిపిసిసి నెంబర్ ఎస్కే జానీ ప్రత్యేకంగా వేం నరేందర్ రెడ్డిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

**జానీ ప్రసంగం:** జానీ మాట్లాడుతూ, నరేందర్ రెడ్డి ప్రజా సేవలో అందించిన విశిష్ట సేవలు ప్రశంసనీయమన్నారు.ఆయన ప్రజల అభివృద్ధి కోసం ప్రాణం పెట్టి పనిచేయడం అందరికి ఆదర్శమన్నారు.తెలుగు రాష్ట్రాల్లో నరేందర్ రెడ్డి వంటి నాయకుల అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.

**వేం నరేందర్ రెడ్డి స్పందన:** ఎస్కే జానీ సహా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి వేం నరేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు.

**కార్యక్రమంలో హైలైట్స్:** పుట్టినరోజు వేడుకల్లో అనేక ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.సామాజిక సేవల ప్రాధాన్యత గురించి చర్చ జరిగింది.స్థానికులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నరేందర్ రెడ్డికి తమ అభిమానం వ్యక్తం చేశారు.

**సామాజిక సేవకు నడుమ జన్మదిన వేడుకలు:** ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి తన పుట్టినరోజును సామాజిక సేవకు అంకితం చేయడం విశేషం. పేదలకు ఆహార ప్యాకెట్లు, అవసరమైన సాయం అందజేశారు.ఈ పుట్టినరోజు వేడుకలు ప్రజల మధ్య సానుకూలత మరియు ఉత్సాహాన్ని తీసుకువచ్చాయి.ఇట్టి కార్యక్రమంలో గోచికొండ శ్రీదేవి, మంజుల, శ్రీనివాస్ గౌడ్ ,ఉమా ,సాంబ మహేష్ తదితరులు పాల్గొన్నారు



## వేం నరేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

### టీజీ క్యాబ్ ఛైర్మన్ రవీందర్ రావు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారులు ముఖ్యమంత్రి వ్యవహారాలు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని నివాసంలో వారిని కలసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు వీరి వెంట ఆదిలాబాద్ డిసిసిబి చైర్మన్ బొజా రెడ్డి తో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సిసి రోడ్డు మరియు డ్రైనేజీ కి శంకుస్థాపన చేసిన





## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56 డివిజన్ లో స్మార్ట్ సిటీ 2కోట్ల 20 లక్షల రూపాయల నిధులతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు జి డబ్ల్యు ఎం సి కమిషనర్ అశ్విని తానిజీ వాకడే తో కలిసి శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.అనంతరం స్మార్ట్ సిటీ 2కోట్ల 20 రూపాయల వయ్యంతో నిర్మించిన జవహర్ నగర్ నూతనంగా బ్రిడ్జి ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్.అనంతరం సాధారణ నిధులు 16 లక్షల రూపాయలతో సిసి రోడ్లు %డ% సిసి డ్రైనేజీలు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు.యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన లావుడ్య రవి నాయక్, హనుమకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డొలి సాగర్ లను అంటే సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు.. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మరియు సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.త్వరలోనే నియోజకవర్గంలోని 13 డివిజన్ల లో అధికార యంత్రాంగం తో కలిసి పర్యటించి మీ మీ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, ఏఎంసీ డైరెక్టర్ కందుకూరి పూర్ణచందర్, జవహర్ నగర్ కాలనీ అధ్యక్షుడు సోమయ్య, మరియు డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కారేపల్లి మండలంలో నూతన రైస్ మిల్ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**ఖమ్మం జిల్లా కారేపల్లి తెలుగు వెలుగు బ్యూరో**

కారేపల్లి మండలంలో క్రాస్ రోడ్ వద్ద నూతన రైస్ మిల్ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేసినరు.

**కార్యక్రమ హైలైట్స్:**

**అతిథుల ప్రసంగం:** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, ఈ రైస్ మిల్ ద్వారా స్థానిక రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధర లభించేలా ఈ మిల్ ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు.యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడంలో పూర్తి స్థాయిలో ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ,ఈ మిల్ స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు.రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందించే దిశగా మిల్లు పనిచేస్తుందని తెలిపారు.రైస్ మిల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయడానికి తమ పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

**ప్రజల స్పందన:** కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు, గ్రామస్థులు హాజరై ఎమ్మెల్యేలు, మిల్ యాజమాన్యాన్ని అభినందించారు.రైస్ మిల్ ప్రారంభంతో పంట దిగుబడులకు తగిన ప్రాసెసింగ్ సౌకర్యాలు అందుతాయనే నమ్మకం వ్యక్తం చేశారు.

**ప్రాజెక్ట్ ముఖ్యాంశాలు:** నూతన మిల్ ద్వారా స్థానికంగా 100కు పైగా ప్రజలకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.రైతుల ధాన్యం రవాణా వ్యయాలను తగ్గించడంతో పాటు పంటలకు తక్షణ మార్కెట్ అందుబాటులో ఉంటుంది.ఆధునిక సాంకేతిక పద్ధతులను ఉపయోగించి



ప్రాసెసింగ్ పనులను వేగంగా నిర్వహించనున్నారు.

**మున్ముందు ప్రణాళికలు:** మిల్లు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి తక్కువ సమయంలో కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయనున్నారు.ఈ కార్యక్రమం కారేపల్లి మండలంలో వ్యవసాయ రంగానికి కొత్త ఉత్సాహాన్ని అందజేస్తూ, రైతుల అభివృద్ధికి మద్దతుగా నిలిచింది.ఇట్టి కార్యక్రమంలో

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు:** దుర్గాప్రసాద్, కోట మైసమ్మ ఆలయ చైర్మన్ పర్సపట్టాభిరామయ్య, ఇమ్మడి తిరుపతిరావు, ధరావత్ భద్రు, ములుగు ఆర్డిఓ మంగీలాల్ నాయక్,వివిధ హెూదాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం





## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా చింతల రాఘవేందర్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నిక

**తెలంగాణ తెలుగు ప్రతినిధి**

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా చింతల రాఘవేందర్ ముదిరాజ్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర కార్యానిర్వాహక అధ్యక్షులుగా ఎన్నికైన చింతల రాఘవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్ ,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాదగోని సత్యం తదితరులు పాల్గొన్నారు.

# అల్లీపూర్ ను త్వరగా మండలం గా ఏర్పాటు చేయాలి.

## మండల ఏర్పాటులో మీడియా పాత్ర కీలకం.

## ఎంపీ, ఎంఎల్ఏ, ఎం.ఎల్.సి ల చొరవకు కృతజ్ఞతలు.

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ (డిసెంబర్ 26) :**



అల్లీపూర్ గ్రామాన్ని నూతన మండలంగా వెంటనే ఏర్పాటు చేయాలని అల్లీపూర్ మండల సాధన సమితి నాయకులు , హైకోర్టు న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ.... 11 గ్రామ పంచాయతీలు ఆల్లిపూర్ నూతన మండల ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం చేయటం చారిత్రక నిర్ణయం అన్నారు. ఉద్యమం మొదటి రోజు నుండి ప్రజల అభిష్టాన్ని ప్రభుత్వానికి చెరవేయటంలో మీడియా సోదరుల కృషి , సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. అంతేగాక అల్లీపూర్ నూతన మండల ఏర్పాటులో చొరవ చూపిస్తున్న ఎంపీ ధర్మపురి అరవింద్, ఎంఎల్ఏ ఎం.సంజయ్ కుమార్, ఎం.ఎల్.సి టి.జీవన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వసతులు కలిగిన అల్లీపూర్ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుండి అల్లీపూర్ మండల ఏర్పాటు పై సానుకూల వార్తలు రావడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. వెంటనే అల్లీపూర్ గ్రామన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాలకృష్ణ నగర్ లో వృద్ధి బంక్వ్యాట్ హాల్ ప్రారంభం...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్పల్లి డివిజన్లోని బాలకృష్ణ నగర్ లో వృద్ధి బంక్వ్యాట్ హాల్ ను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి జగదీశ్వర్ గౌడ్, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు లు పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు గొట్టిముక్కల గౌతమ్, గుత్తికొండ శంకర్ రావు, గుత్తికొండ మురళి లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వం పై ప్రభుత్వ ఉద్యోగాల పై ఆదార పడకుండా స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలని సూచించారు.



# “కలకలం రేపుతున్న మహిళా కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ మృతి

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

కామారెడ్డి: కామారెడ్డి జిల్లాలో పోలీసు శాఖలో తీవ్ర కలకలం రేగిపింది. భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట మహిళా కానిస్టేబుల్ శ్రుతి అదృశ్యం కావడం.. అయితే శ్రుతి, మరో వ్యక్తి మృతదేహాలు అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద లభించగా.. అక్కడే ఎస్సై సాయికుమార్ కారు కూడా కనిపించినప్పటికీ, అతని ఆచూకీ లేకుండా పోయింది. ఈ పరిణామాలతో అసలు ఏం జరిగిందనేదానిపై చర్చ జరుగుతుంది. ఈ ఘటనపై రకరకాల ప్రచారాలు తెరమీదకు వస్తుండగా పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నారు.భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం నుంచి స్విచాఫ్ వస్తుంది. దీంతో ఆయన కుటుంబ సభ్యులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే పోలీసు అధికారులు ఆయన కోసం ఆరా తీయడం ఆరంభించారు.మరోవైపు బీబీపేట పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి బయలుదేరింది. ఆమె ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఆమె పనిచేస్తున్న బీబీపేట పోలీసులను సంప్రదించారు. అయితే ఆమె పని ముగించుకుని వెళ్లిపోయిందని వారు సమాచారం ఇచ్చారు. దీంతో శృతి తల్లిదండ్రులు ఆందోళన చెంది అధికారులను సంప్రదించారు. దీంతో పోలీసులు ఆమె ఫోన్ సిగ్నల్ ట్రేస్ చేసే పనిలో పడ్డారు.ఈ క్రమంలోనే బుధవారం అర్ధరాత్రి సమయంలో సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద శృతి, మరో వ్యక్తి సెల్ ఫోన్‌లు లభించాయి. అయితే అక్కడే భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన కారు, చెప్పులు కూడా ఉన్నాయి. అనుమానంతో చీకట్లోనే చెరువులో గాలింపు చర్యలు చేపట్టగా.. శృతితో పాటు మరో వ్యక్తి మృతదేహాలు లభించాయి. పూర్తీ సమాచారం తెలియాల్సి వుంది:-



# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నా

## డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి సిర్గాపూర్ డిసెంబర్ 26**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ కిషన్ నాయక్ తాండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ రాథోడ్ గారి నూతన గృహప్రవేశం వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా రాములు కు కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారితో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ పాటిల్ మాజీ సర్పంచ్. బి రాజు. దివాకర్ రెడ్డి. బాబు . జగ్గు. ధన్సింగ్ తదితరులు పాల్గొన్నారు



## మహిళల రక్షణ కోసం చట్టాల్లో మంచి మార్పులు వచ్చాయి, సీఐ శ్రీనివాస్ గౌడ్

**తెలుగు వెలుగు డిసెంబర్ 26 శంకర్ పల్లి**

ఆడపిల్లలపై చిన్నారులపై గౌరవం చూపుకున్న పరవాలేదు కానీ అగౌరవపరిచి హింసను కలిగిస్తే చట్ట ప్రకారం జైలుకెళ్లడం ఖాయమని శంకర్ పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. గురువారం నాడు స్థానిక మోహన్ ఫంక్షన్ హాల్లో ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల మానసిక హింస అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తసంబంధికులని మన ఇంటి వారే అని ఆడపిల్లలను పట్టుకొని తిట్టి కొడితే బాధితులు స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేస్తే పోక్సో చట్టం కింద జైలుకు వెళ్లే చట్టాలు కొత్తగా వచ్చాయన్నారు . కాబట్టి ఆడపిల్లల జోలికి వెళ్ళొద్దని కూడా వారికి సహాయం చేసే విధంగా సహాయం చేసే విధంగా ధైర్యం ఇచ్చే విధంగా చూపాలని ఆయన పిలుపునిచ్చారు. ఆడపిల్లలు నేటి సమాజంలో ధైర్యంగా ఉండాలంటే చదువుకోవాలని తద్వారా చట్టాల గురించి తెలుస్తాయన్నారు. ఎంవి ఫౌండేషన్ కోఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ బాలికల సంఘాల ఏర్పాటు అదేవిధంగా మండల జిల్లా స్థాయి ఆడపిల్లల సమానత్వ కమిటీ టి ఎ స్ స్ ఏర్పడి చాలా సమస్యలు పరిష్కరించామని అన్నారు . ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐసిడిఎస్ సుప్రవేజర్ రేవతి , చేవెళ్ల టీం ప్రతినిధి, ప్రమీల, మధర్స్ కమిటీ అధ్యక్షులు జిల్లా కమిటీ, సభ్యులు, మానస, భవ్య, పద్మ, మరియు ఏం వి ఫౌండేషన్ ప్రతినిధులు, నాగమణి ,మంగమ్మ ఆశీర్వాదములు పాల్గొన్నారు.



## ప్రవీణ్ కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం

**తెలుగు వెలుగు పెబ్బేర్**

పెబ్బేర్ మున్సిపాలిటీ పరిధిలోనితోమాలపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ లక్ష్మన్న కుమారుడు అనారోగ్యంతో మృతి చెందగా గురువారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ అరుణ మధు, బిఆర్ఎస్ నాయకుడు వీరస్వామి నాయుడు,ఆదేశాల మేరకు ప్రవీణ్ కుమార్ మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అరుణ మధు మాట్లాడుతూ ఆ కుటుంబానికి అన్నివిధాలుగా బి ఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదుకుంటారని హామీ ఇవ్వడం జరిగిందినివారు అన్నారు. మాజీ ఎంపీటీసీ లావణ్యమొగులన్న, వీరాస్వామి,రాములు యాదవ్,భారత్ రెడ్డి, బీచుపల్లి, నీలంగోవర్ధన్, రాజు, రాముడు,ఆనంద్, రాముడు,తదితరులు పాల్గొన్నారు.



## చరబండ రాజు కాలనీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ నేత మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి వితరణ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

బాలానగర్ చరబండ రాజు కాలనీలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తన వంతు సహాయంగా 80 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యుల కు అందజేశారు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం ఆలయ కమిటీ సభ్యులు దాతలను సంప్రదిస్తున్నారు. దాతలు ఒక్కరొక్కరుగా ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి ధన, వస్తు రూపేన సహాయం చేస్తున్నారు. చెరబండరాజునగర్ లో వెలసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం దినదిన అభివృద్ధి చెందుతూ ఆంజనేయ భక్తులను ఆకర్షిస్తోంది. ఆలయ కమిటీ అభ్యర్థన మేరకు ఈ సందర్భంగా మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి విచ్చేసి ఆలయం అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా రూ.80 వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డిని శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, స్వాతి, పలమారి రాజు, విజయ్ కుమార్, రమేష్, వెంకట్ రెడ్డి, దర్శన్, శ్రవణ్ కుమార్, సుజాత, తులసి, సోని, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## ఖరీదైన కారుకు మంటలు

### 45 నిమిషాలు శ్రమించి మంటలు ఆర్పివేసిన సిబ్బంది

**ముంబై,డిసెంబర్ 26 తెలుగు వెలుగు:**

మహారాష్ట్ర ముంబైలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కోస్టల్ రోడ్‌లో కోట్ల ఖరీదైన లగ్జరీ లాంబోర్గినీ కారు మంటల్లో చిక్కుకుంది. బుధవారం రాత్రి 10:20 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని దాదాపు 45 నిమిషాలు శ్రమించి మంటలను ఆర్పివేశారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. గుజరాత్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఆరెంజ్ కలర్ కారు క్యాబిన్‌లో మంటలు వస్తున్న వీడియోను వ్యాపార దిగ్గజం గౌతమ్ సింఘానియా ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. ఈ కారు ఖరీదు రూ.9 కోట్లు అని సమాచారం.



# మహాకుంభమేళాకు భారీగా ఏర్పాట్లు

### ముఖ్య అతిథుల కోసం ప్రత్యేకంగా విభాగాలు

### అడర్ టన్నెట్ డ్రోన్లతో ప్రమాదాల నివారణ చర్యలు

**అలహాబాద్,డిసెంబర్26 తెలుగు వెలుగు:**

మహాకుంభమేళ.. 12 ఏళ్లకు నిర్వహించే వేడుక. సాధువులు, భక్తులు, పర్యాటకులు భారీగా కుంభమేళాకు తరలివస్తారు. ఈసారి 45 కోట్ల మంది రావచ్చనే అంచనాల మేరకు యూపి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. .అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లపై దృష్టి పెట్టింది. ఈ వేడుకను విజయవంతం చేసేందుకు ఈసారి విరివిగా ఆధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగ్ రాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు ఉత్తరప్రదేశ్ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రత్యేకంగా హైఎండ్ టెక్నాలజీని వాడుతున్నారు. అండర్ వాటర్ డ్రోన్లను అందుబాటులోకి తెస్తున్నారు. సీసీ కెమెరా నిఘా నేత్రాలు ఎటూ వుంటాయి. ఐతే ఈసారి సరికొత్తగా అండర్‌వాటర్ డ్రోన్లను వినియోగించబోతున్నారు. ట్రయిల్స్ కూడా నిర్వహించారు.ఎవరైనా నీళ్లలో మునిగిపోతే వెంటనే గుర్తించే వారిని కాపాడేలా అండర్ వాటర్ డ్రోన్లను వినియోగంలోకి తెస్తున్నారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లో పర్యాటకుల వసతి సహా భద్రత కోసం పకడ్బందీ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తలెత్తకుండా .. మహాకుంభమేళ-2025ని విజయవంతం చేసేలా చర్యలు చేపడుతున్నారు అధికారులు.ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించనున్న మహా కుంభ మేళా 2025 సందర్భంగా భారతదేశం నుంచి మాత్రమే కాదు విదేశాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు అలాగే భారీ సంఖ్యలో సెలబ్రేటీలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ మహా కుంభమేళాలో పాల్గొనే ప్రముఖులందరికీ ఆహ్లాదకరమైన అనుభూతిని అందించడానికి, వారి బస, ఇతర ప్రోటోకాల్‌లకు సంబంధించిన సౌకర్యాలు కల్పించడానికి సన్నాహాలు చేయబడ్డాయి. మహాకుంభమేళా 2025 మొదటి ప్రధాన స్నానోత్సవం (పుష్య మాసం పౌర్ణమి) నుండి అంటే 13



జనవరి 2025న ప్రారంభమవుతుంది. చివరి ప్రధాన స్నానోత్సవం (మహాశివరాత్రి) 26 ఫిబ్రవరి 2025న జరగనుంది. ఈ మహా కుంభ మేళాను మొత్తం 45 రోజుల పాటు నిర్వహించనున్నారు.మహా కుంభమేళా జరిగే సమయంలో యాత్రికులు, పర్యాటకులు, భారతదేశం, విదేశాల నుంచి ప్రముఖులు, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు వస్తారు. జాతర ప్రాంతంలో విశిష్ట/అతి విశిష్ట వ్యక్తుల రాక సమయంలో సౌలభ్యం కోసం, 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూం ఏర్పాటు చేయబడింది. ఇక్కడ అధికారులు, ఉద్యోగులు మోహరించనున్నారు. జాతరకు వచ్చే ప్రముఖుల ప్రోటోకాల్ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ స్థాయిలో ముగ్గురు అదనపు జిల్లా మెజిస్ట్రేట్లు, ముగ్గురు డిప్యూటీ జిల్లా మెజిస్ట్రేట్లు, ముగ్గురు నాయబ్ తహసీల్దార్లు, నలుగురు అకౌంటెంట్లను నియమించారు. దీనితో పాటు డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను మొత్తం 25 సెక్టార్‌లలో సెక్టార్ మేజిస్ట్రేట్‌లుగా నియమించారు. వారు వారి సంబంధిత రంగాలలో ప్రోటోకాల్ ఏర్పాట్లను నిర్ధారిస్తారు. ప్రత్యేక ప్రముఖులకు ప్రోటోకాల్ ప్రకారం మహా కుంభ మేళా -2025 సందర్భంగా 50 మంది

### ప్రైవేట్ కట్టడాల కోసం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం

### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సందర్శన

### మిద్దెపాక రవీందర్, మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

ప్రైవేట్ కట్టడాల కోసం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇట్టి దుశ్చర్యపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విద్యాపాక రవీందర్ డిమాండ్ చేశారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారిపై నిర్మించిన డివైడర్ను ప్రైవేటు వ్యక్తుల కోసం అక్రమంగా తొలగించిన ప్రదేశాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దపాక రవీందర్ , రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు , టిఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మరిపట్ల అంజయ్య, మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఈరెల్లి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ వివేకానంద, మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మారపల్లి ఎల్లయ్య బృందం సందర్శించి పరిశీలించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వర్ధన్నపేట నియోజకవర్గం లో నూతనంగా మున్సిపాలిటీ అయిన తర్వాత రహదారుల విస్తరణ సుందరీకరణలో భాగంగా సుమారు రెండు కోట్ల రూపాయలతో సెంటర్ లైటింగ్ డివైడర్లను సుమారు రెండు కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. కొంతమంది వ్యాపారస్తుల అభివృద్ధి కోసం ప్రైవేట్ కట్టడాల కోసం జాతీయ రహదారిలో నిర్మించిన సుమారు 500 మీటర్ల 50 లక్షల విలువగల డివైడర్లను ఎలాంటి



పర్మిషన్లు లేకుండా రాత్రికి రాత్రే తొలగించడం దారుణం అన్నారు. రోడ్డు వెడల్పు లో ఎంతోమంది పేద ప్రజల ఇళ్లను కూల్చివేసి అభివృద్ధికి సహకరించాలని కోరితే నేటికీ సొంత ఇల్లు లేక అనేక అవస్థలు పడుతున్నారన్నారు. అలాంటి వారిని గ్రామ అభివృద్ధి కోసం ఇబ్బందులు ఒకవైపు పడతా ఉంటే మరోవైపు వ్యాపారస్తుల కట్టడాల కోసం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నప్పటికీ అధికారులు చూస్తూ ఉండడం సరైన పద్ధతి కాదని వారన్నారు. ఇట్టి విషయంపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిసి డివైడర్ను ధ్వంసం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని కోరుతామన్నారు.

# మహా మండల పూజలో పాల్గొన్న

### సేవలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 27 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి అయ్యప్పస్వామి మహా మండల పూజ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.అనంతరము స్వామి వారి అష్టాభీషేకాలలో పాల్గొని పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తు గురుస్వామి, నందిమల్ల. అశోక్, ఆలయ అధ్యక్షులు నగేష్,గట్టు వెంకన్న, చిట్యాల.రాము, అఖిలెందర్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శరణ గోశాలతో అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన దేవాలయ ప్రాంగణం

### మహా మండల పూజలో పాల్గొన్న మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి.

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ తెలుగు వెలుగు న్యూస్**

శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా మండల పూజ అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా ఈ పూజ కార్యక్రమంలో మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు.

రావుల.చంద్రశేఖర్ రెడ్డి గారికి ఆలయ కమిటీ పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు అని గురుస్వామి నందిమల్ల.అశోక్ తెలిపారు.అనంతరం ఉత్సవ మూర్తికి రావుల.చంద్రశేఖర్ రెడ్డి అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి చక్రస్నానం మరియు ఊరేగింపులో పాల్గొన్నారు. అన్నం అయ్యప్పతో స్వామి వారికి నైవేద్యం సమర్పించిన స్వాములకు స్వయంగా భిక్ష వడ్డించారు.రావుల.చంద్రశేఖర్ రెడ్డి గురుస్వాములకు గానపరులకు, నాయిబ్రహ్మణులకు ఘనంగా సన్మానం చేసారు.రావుల.చంద్రశేఖర్ రెడ్డి రాజానగరం జాతరలో కలియతిరుగుతూ తన వెంట ఉన్న నాయకులు కార్యకర్తలకు తినుబండారాలు ఇప్పించి ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు ముత్తుకృష్ణ నరేందర్, బీచుపల్లి యాదవ్, నందిమల్ల అశోక్, కాగితాల గిరి వెంకటేష్,ప్రకాష్,బాలు నాయుడు ఆలయ కమిటీ అధ్యక్షులు నగేష్ గట్టు వెంక్కన్న,బి.ఆర్.ఎస్ నాయకులు పి.రమేష్ గౌడ్ నంది మల్ల.శారద,నాగన్న యాదవ్, ఉంగ్లమ్మ. తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, పెబ్బేరు రాజశేఖర్, జాత్రు నాయక్, యుగంధర్ రెడ్డి,యాదయ్య సాగర్,నాతమయ్య,ఎం.డి.గౌస్,వడ్డే.రమేష్, వహీద్, తోట.శ్రీను,ఆటో యూనియన్ నాయకులు యాదయ్య,తాత రాములు,అనిల్, జెంగిడి వెంకటేష్,గుర్రం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# మనమంతా కలసి పనిచేద్దాం రండి..

## తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

మీపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి

డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి

చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు



**హైదరాబాద్,డిసెంబర్26 తెలుగు వెలుగు:**

కలసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. రానున్న రోజుల్లో ఇండస్టీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్టీ ప్రముఖులు తమ సూచనలను ఉప సంఘం దృష్టికి తీసుకెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్టీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. సినిమా పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సిఎం రేవంత్ ను కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్టీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్టీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సిఎం సూచించారు. ఈ క్రమంలో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్టీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వ వైఖరిని సీఎం వారికి వివరించారు.'ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యాటకం, ఎకోటూరిజాన్ని ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ తెల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యల ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సుల నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం' అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని... ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌ ఉండాలి' అని తెలిపారు. మురళీ చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు. 'తెలంగాణలో అద్భుతమైన పర్యాటక ప్రదేశాలున్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అందరు సీఎంలూ పరిశ్రమను బాగానే చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా మాకు ప్రోత్సాహం అందిస్తోంది. దిల్‌రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించడం హర్షణీయం అని దర్శకుడు రాఘవేంద్రరావు అన్నారు. 'నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నా. హైదరాబాద్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాలి. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. సంధ్య థియేటర్ ఘటన మమ్మల్ని ఎంతగానో బాధించింది. ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుంది. సినిమా రిలీజ్‌లో పోటీ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమాలు విడుదలవుతున్నందున విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం అని మురళీ మోహన్ అన్నారు. ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలి. నగరాన్ని ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్‌గా చేయాలనేది మా కల అని నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అనంతరం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. సీఎంతో చర్చించిన విషయాల గురించి తెలియజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధే ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తెలుగు సినిమా స్థాయిని పెంచేందుకు ముఖ్యమంత్రి తమకు కొన్ని విషయాల్లో దిశా నిర్దేశం చేశారని చెప్పారు. ఇటీవల కాలంలో పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం ఏర్పడిందని ప్రచారం జరిగిందని, అదంతా కేవలం అపోహ మాత్రమేనని స్పష్టం చేశారు. త్వరలో మరోసారి ముఖ్యమంత్రితో భేటీ అవుతామని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమ పట్ల తనకు ఉన్న విజన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాతో పంచుకున్నారు. తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం, పరిశ్రమ కలిసి పనిచేయాలని దానిపై ఆయన చర్చించారు. అందుకు అనుగుణంగా మేమంతా కలిసి వర్క్ చేస్తాం. ఇండియన్ సినిమా వాళ్లే కాకుండా హాలీవుడ్ వాళ్లు కూడా హైదరాబాద్‌లో షూటింగ్స్ చేసుకునేలా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే విషయంపై చర్చించారు. దానిపై చిత్రపరిశ్రమ మొత్తం మరోసారి చర్చించుకుని ఎఫ్‌డీసీ ద్వారా ఆయనకు సలహాలు, సూచనలు ఇస్తాం. హైదరాబాద్‌ను సినిమా ఇండస్ట్రీకి ఇంటర్నేషనల్ హబ్‌గా మార్చేందుకు అడుగులు వేస్తాం. డ్రగ్స్ విషయంలో ప్రభుత్వానికి సహకరిస్తాం. ఈ మధ్య జరిగిన కొన్ని అనివార్య సంఘటనల వల్ల పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరుగుతోంది. అది అపోహ మాత్రమే. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నేను బాధ్యతలు తీసుకున్నాక వారం రోజులు అయింది. యూఎస్ వెళ్లి రాగానే ముఖ్యమంత్రిని కలిశాను. ఇండస్ట్రీ అభివృద్ధి మాత్రమే ఇక్కడ విషయం. బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు అనేది చిన్న విషయం. అది ముఖ్యం కాదు. ఇంటర్నేషనల్‌గా తెలుగు చిత్రపరిశ్రమను అభివృద్ధి చేయడం అనేది అజెండా' అని దిల్ రాజు తెలిపారు.

# మహారాష్ట్రలో ఓటర్ల జాబితా కుట్ర

### బిజెపి గెలుపు వెనక సిఇసి ఉంది

### బెళగావి సదస్సులో రాహుల్ ఆరోపణలు

**బెంగళూరు,డిసెంబర్26తెలుగు వెలుగు:**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బెళగావిలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో రాహుల్ మాట్లాడారు. ఓటర్ల జాబితాలో కుట్ర జరిగిందని ఆరోపించారు. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత మహారాష్ట్రలోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 72 లక్షల మంది కొత్త ఓటర్లు చేరారని తెలిపారు. ఆ నియోజకవర్గాల్లో 102 స్థానాలను బీజేపీ గెలుచుకుందని వెల్లడించారు. ఓటర్ల జాబితాలో మార్పులు కారణంగానే బీజేపీ ఎన్ని స్థానాలు గెలుచుకుందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఫలితాల వెనక సీఈసీ పాత్ర అనుమానాస్పదంగా ఉందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ప్రతినిధి బృందం.. ఎన్నికల సంఘాన్ని కలిసి ఆందోళన వ్యక్తం చేసింది. ఓటర్ల జాబితాలోని వ్యత్యాసాలను, ఓటర్ల సంఖ్య అసాధారణంగా పెరగడాన్ని ఎత్తి చూపించింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత 47 లక్షల మంది ఓటర్లు కొత్తగా చేరారని చెప్పింది. అయితే కాంగ్రెస్ ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. కేవలం 2 శాతం మందే కొత్తగా చేరారని తెలిపింది. కొత్త ఓటర్లంతా 18-19 వయసు వారని పేర్కొంది.మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మహాయుతి కూటమి 230 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ 132, శివసేన 57, ఎన్సీపీ 41 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ కేవలం 16 స్థానాలే గెలుచుకుంది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) (ఒజినివిరిజిని ఌుతినిజిని) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఢిల్లీ ఎయిమ్స్‌కి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, పలువురు కాంగ్రెస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఎయిమ్స్ వద్ద భద్రతను పెంచారు. ప్రస్తుతం మన్మోహన్ సింగ్ అత్యవసర విభాగంలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు.



# కాంగ్రెస్‌లో సంస్థాగతంగా భారీ సంస్కరణలు

### జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట ప్రచార కార్యక్రమాలు

### ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడి

**బెంగళూరు,డిసెంబర్26తెలుగు వెలుగు:**

కాంగ్రెస్‌లో సంస్థాగతంగా భారీ సంస్కరణలు తీసుకురాబోతున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. వెంటనే ఈ ప్రక్రియ మొదలవుతుందన్నారు. కర్ణాటకలోని బెళగావిలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం వేణుగోపాల్ మీడియాతో మాట్లాడారు. సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులతో పాటు పలు అంశాలపై తీర్మానాలను ఆమోదించినట్లు చెప్పారు. 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట డిసెంబర్ 2024 నుంచి జనవరి 2026 వరకు ప్రజా సమస్యలపై ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. 2025వ సంవత్సరం పార్టీలోని ప్రతిస్థాయిలో సంస్థాగత పునరుద్ధరణ ఏడాదిగా నిలుస్తుందని చెప్పారు. పల్లెలు, పట్టణాల నుంచి 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర' పేరిట దేశవ్యాప్త ప్రజా ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. తూర్పు లద్దాఖ్‌లోని కీలక ప్రాంతాల నుంచి భారత్, చైనా బలగాల ఉపసంహరణపై సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది. ఏప్రిల్ 2020 నాటి స్థితిని పునరుద్ధరించాలనే భారత్ లక్ష్యం నెరవేరలేదని తెలిపింది. ఇది భారతకు అతిపెద్ద ఎదురుదెబ్బగా అభివర్ణించింది. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం కలగజేసుకుని వారి భద్రత, శ్రేయస్సుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకొని దేశంలో పలుచోట్ల దాడులు జరగడంపైనా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సామాజిక -ఆర్థిక సర్వేను వీలైనంత త్వరగా చేపట్టాలని తీర్మానించింది. దేశవ్యాప్తంగా నిత్యావసర ధరలు పెరిగిపోతున్నాయని, పేదలకు ఆర్థిక మద్దతు, మధ్యతరగతి ప్రజలకు పన్ను రాయితీలు ఇవ్వాలని సీడబ్ల్యూసీ సమావేశంలో తీర్మానం చేశారు.

# తెలంగాణ సర్కార్‌కు రాహుల్ అభినందనలు

### దేనికి అభినందనలంటూ బండి విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్26తెలుగు వెలుగు:**

తెలంగాణ సర్కారుకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అభినందనలు తెలపడంపై కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఏం సాధించిందని కాంగ్రెస్ సర్కారుకు శుభాభినందనలను చెప్తున్నారో రాహుల్ గాంధీ..? అంటూ ప్రశ్నించారు. దేనికి భేష్.. దేనికి శభాష్ అంటూ రాహుల్ ను ప్రశ్నిస్తూ సోషల్ మీడియా ఎక్స్ లో పోస్ట్ చేశారు. మహాలక్ష్మిని మాయ చేసినందుకా భేష్.. మహిళలు సిగలు పట్టుకుని కొట్టుకునే అరాచక పరిస్థితికి శభాష్.. చెబుతున్నారా అంటూ ప్రశ్నల్లాలు సంధించారు. రైతు భరోసా వాయిదాల దిశ అయినందుకు భేష్.. రైతుల చేతికి సంకెళ్లేసినందుకు శభాష్ అంటున్నారా అని ఎద్దేవా చేశారు. విద్యాభరోసా కార్డు ఊసే ఎత్తనందుకు భేష్.. విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్లు పెడుతున్నందుకు శభాష్ చెబుతున్నారా అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లు ఇంకా రానందుకు భేష్.. ఉన్న ఇండ్లు కూలగొడుతున్నందుకు శభాష్ చెబుతున్నారా అంటూ నిలదీశారు. చేయూతగా రూ.4000 ఫించను అందనందుకు భేష్.. ఇచ్చే ఫించన్లు కూడా ఆలస్యం చేస్తూ ఏడిపిస్తున్నందుకు శభాష్ అంటూ ప్రశ్నించారు. అభివృద్ధి ఆశ లేదు.. సంక్షేమం ఊసు లేదు.. పనికొచ్చే పని లేదు.. పనికిమాలిన డైవర్షన్ పాలిటిక్స్‌కు అద్దులేదు అంటూ కాంగ్రెస్ పాలనపై బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు.




# కాశ్మీర్ లేకుండా భారత చిత్రపటం

### బెళగావి సదస్సులో కాంగ్రెస్ ఫ్లెక్సీ

### మండిపడ్డ బిజెపి నేతలు

**బెంగళూరు,డిసెంబర్26 తెలుగు వెలుగు:**

కాంగ్రెస్ మరో వివాదంలో ఇరుక్కుంది. ఇప్పటికే పార్లమెంట్ సమావేశాల్లో జార్జ్ సోరోస్‌తో సంబంధాలు, రాహుల్ గాంధీ ఎంపీలను తోసివేయడం వంటి అంశాలపై బీజేపీ ఆ పార్టీని కార్నర్ చేసింది. తాజాగా కాంగ్రెస్ 'భారతదేశ మ్యాపు'ని వక్రీకరించడం వివాదాస్పదంగా మారింది. జమ్మూ కాశ్మీర్ లేకుండా భారతదేశ మ్యాపుని పోస్టర్లుగా వేయడంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. కర్ణాటక బెళగావిలో కాంగ్రెస్ అత్యున్నత సమావేశం సీడబ్ల్యూసీ మీటింగ్ జరుగుతోంది. మహాత్మా గాంధీ ఏఐసీసీ సమావేశానికి అధ్యక్షత వహించి శతాబ్ది గడవడంతో కాంగ్రెస్ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనికోసం కాంగ్రెస్ పోస్టర్లను, జ్యానర్లను ప్రదర్శించింది. వీటిలో జమ్మూ కాశ్మీర్ పూర్తిగా లేని భారతదేశ మ్యాపుని ఉంచారు. ఇప్పుడు ఇది వివాదంగా మారింది. బీజేపీ కర్ణాటక రాష్ట్ర విభాగం ఎక్స్ వేదికగా విమర్శలు చేసింది. 'కాశ్మీర్‌ను పాకిస్తాన్‌లో భాగంగా చిత్రీకరించడం ద్వారా భారతదేశ సార్వభౌమాధికారాన్ని పూర్తిగా అగౌరవపరుస్తుంది' అని నిందించింది. ఇదంతా కేవలం తమ ఓటు బ్యాంకుని సంతోషపెట్టడానికే అని, ఇది సిగ్గుచేటని బీజేపీ పోస్ట్ చేసింది. బీజేపీ సీనియర్ నేత షెహజాద్ పూనావాలా ఈ వివాదంపై స్పందిస్తూ.. ఇది 'భారత్ జోడో, తుక్డే-తుక్డే' ఆలోచనల్ని నొక్కి చెబుతోందని అన్నారు.'రాహుల్ గాంధీ కాశ్మీర్ పాకిస్తాన్‌లో భాగం కావాలనుకునే ఇల్హాన్ ఒమర్‌తో సమావేశమవుతారు. సోనియా గాంధీ కాశ్మీర్ పాకిస్తాన్‌కి ఇవ్వాలనే సంస్థకు సహ అధ్యక్షురాలు' అని పూనావాలా అన్నారు. పాక్ పాటలు పాడటం, పాకిస్తాన్‌కి జమ్మూ కాశ్మీర్‌ని అప్పగించడం కాంగ్రెస్ ఎజెండాగా ఉందని పూనావాలా దుయ్యబట్టారు. మరో బీజేపీ నేత అమిత్ మాల్వియా స్పందిస్తూ.. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల్లో భాగం, ఇది భారత ముస్లింలు పాకిస్తాన్‌కి మరింత విధేయులుగా ఉన్నారని సూచిస్తోందని, కాంగ్రెస్ కొత్త ముస్లింలీగ్ అని విమర్శించారు. బెళగావిలో కాంగ్రెస్ 'నవ సత్యాగ్రహ్ బైఠక్' (సీడబ్ల్యూసీ సమావేశం) ప్రారంభమైంది. జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరంభించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీ ఏర్పాటు చేసిన బ్యానర్‌ల కారణంగా దుమారం చెలరేగింది. అందులో భారత చిత్రపటాన్ని తప్పుగా చూపడమే అందుకు కారణం. దీంతో కాంగ్రెస్‌పై భాజపా విమర్శల బాణాలు ఎక్కుపెట్టింది.'బ్యానర్‌లోని భారత చిత్రపటంలో జమ్మూకశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలు కనిపించకుండా పోయాయి. కశ్మీర్‌ను పాకిస్తాన్‌లో భాగం చేసేలా చిత్రపటాన్ని వక్రీకరించింది. దీన్ని ప్రదర్శించడం భారత సార్వభౌమాధికార గౌరవానికి భంగం కలిగించడమే అవుతుంది. ఓట్ల బ్యాంకును పెంచుకునేందుకే ఇలంతా చేస్తోంది. నిజంగా ఇది సిగ్గుచేటు..! తక్షణమే బ్యానర్లను తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి' అంటూ సీఎం సిద్దరామయ్యను భాజపా 'ఎక్స్' (ట్విటర్) వేదికగా డిమాండ్ చేసింది. 'గాంధేయ భారత్ పేరుతో కొందరు కాంగ్రెస్ వ్యక్తులు దేశ చిత్రపటాన్ని వక్రీకరించారు. స్వార్థం, బుజ్జగింపు రాజకీయాల కోసం కాంగ్రెస్ ఎలాంటి పని చేయడానికైనా సిద్ధంగా ఉంటుందనడానికి ఈ బ్యానరే నిదర్శనం. భారత ఐక్యత, సమగ్రతను కాపాడతామంటూ ప్రమాణం చేసిన కాంగ్రెస్ నేతలు వాటిని ఉల్లంఘించడం ఆందోళనకరం. చిత్రపటంలో కొన్ని ప్రాంతాలను తొలగించేందుకు కారణం ఏంటి..? ఇది ఆ పార్టీ కుట్రలో భాగమా..?' అని భాజపా నేత సుధాంశు త్రివేది ప్రశ్నించారు. దేశాన్ని అస్థిర పరిచేందుకు యూఎస్ పెట్టుబడిదారు జార్జ్ సోరోస్‌తో కాంగ్రెస్ చేతులు కలిపిందని తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై స్పందించిన హస్తం పార్టీ ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలను ఖండించింది. ఆ బ్యానర్లను తమ పార్టీ అధికారికంగా పెట్టించింది కాదని.. ఎవరో అనుచరులు పెట్టి ఉంటొచ్చు అని పేర్కొంది.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల, డిసెంబర్ 26 తెలుగు వెలుగు:**

వేంకటేశ్వరస్వామిని మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ నైనా జైస్వాల్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, అమర్నాథ్ రెడ్డి దర్శించుకున్నారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికలు ఎటువంటి ఘర్షణలు లేకుండా శాంతియుతంగా, నిజాయితీగా జరగాలని శ్రీవారిని గతంలో కోరుకున్నట్లు గవర్నర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఆ దేవ దేవుడిని ప్రజలు ఎలా అయినా ప్రార్థించవచ్చని, ఆ స్వేచ్ఛ భగవంతుడు మనందరికీ ఇచ్చారని ఆయన అన్నారు. మహిళలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, కఠినమైన శిక్షలు అమలు చేస్తేనే నేరాలు చేయాలనుకునే వారి వెన్నులో వణుకు పుడుతుందని ఆయన చెప్పారు. తప్పు ఎవరు చేసినా కఠిన శిక్షలు విధిస్తేనే ఆడవారికి నిజమైన రక్షణ కల్పించిన వాళ్లమవుతామని గవర్నర్ చెప్పుకొచ్చారు. మరోవైపు జనవరి 10 నుంచి 19 వరకూ వైకుంఠద్వార దర్శనాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 6 నుంచి 10 గంటల వరకూ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు నిర్వహించనున్నారు. ఆ తర్వాత భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు. కోయిల్ ఆళ్వార్ నేపథ్యంలో 7వ తేదీన వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ ప్రకటించింది. దీంతో 6వ తేదీన ఎలాంటి సిఫారసు లేఖలను తీసుకోమని ఆలయ అధికారులు తెలిపారు.



## న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

### విశాఖ పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ

**హైదరాబాద్,డిసెంబర్26తెలుగు వెలుగు:**

ప్రపంచం మొత్తం 2024కి గుడ్‌బై చెప్పి.. 2025కి ఆహ్వానం పలికేందుకు సిద్ధం అవుతోంది.. అయితే, న్యూ ఇయర్ వేడుకలు జరిగే సమయంలో.. ఆయా సిటీల్లో ఎక్కడిక్కడ పోలీసులు పలు ఆంక్షలు విధిస్తున్నారు .. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఆంక్షలు పెడుతున్నారు.. న్యూ ఇయర్ వేడుకల కోసం ప్రత్యేకంగా గైడ్‌లైన్స్ రూపొందిస్తున్నారు.. ఇక, న్యూ ఇయర్ వేడుకలకు సాగర నగరం వైజాగ్ ముస్తాబవుతుండగా.. న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి పోలీస్ కమిషనర్ గైడ్‌లైన్స్ విడుదల చేశారు .. ఇవెంట్స్ నిర్వహించాలనుకునే వారి నుండి దరఖాస్తులకు ఆహ్వానించారు.. అయితే, అనుమతి లేకుండా ఈవెంట్స్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు హోటల్స్, క్లబ్‌లు, పబ్‌ల నిర్వహణలు అర్ధరాత్రి 1 గంట వరకు మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు విశాఖ పోలీస్ కమిషనర్.. ఇక, ఈవెంట్స్ నిర్వహించే వారు.. ఎంట్రీతో పాటు.. ఎగ్జిట్ పాయింట్స్ లో సీసీ కెమెరాలు కచ్చితంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వాడితే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.. ఇక, నోవోటేల్ హోటల్ జంక్షన్, ఆర్‌కె బీచ్ , భీమిలి, గాజువాక, పెందుర్తి పరిసరాల్లో 'షీ–టీమ్స్' లను ఏర్పాటు చేయనున్నారు.. మద్యం తాగి వాహనం నడిపితే రూ. 10,000 జరిమానా లేదా 6 నెలల జైలుశిక్ష తప్పదని.. డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు లేదా శాశ్వతంగా సస్పెండ్ చేయబడుతుందని కమిషనర్ ఆఫ్ పోలీస్ శంఖబ్రత బాగ్చి పేర్కొన్నారు ..



## చిల్డ్రన్స్ డేను మార్చాల్సిందే

### వీర బాల దివస్‌ను చిల్డ్రన్స్‌డేగా గుర్తించాలి

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,డిసెంబర్26తెలుగు వెలుగు:**

చిల్డ్రన్స్ డేను మార్చాల్సిందేనని, వీర బాల దివస్‌ను చిల్డ్రన్స్‌డేగా గుర్తించాలని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి భారతీయ సాహసయోధులైన సాహిబ్‌జాదా జోరావర్ సింగ్, సాహిబ్‌జాదా ఫతే సింగ్‌లకు ఘన నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 1500 ఏండ్ల క్రితం భారతీయత కోసం, ధర్మం కోసం పదవ సిక్కు గురువు శ్రీ గురు గోవింద్ సింగ్ కుమారులైన.. బాబా జోరావర్ సింగ్, బాబా ఫతే సింగ్ బలిదానమయ్యారని తెలిపారు. డిసెంబర్ 26ను వీర్ బాల్ దివస్‌గా గుర్తించడం వారి త్యాగానికి, ధైర్యానికి ఘన నివాళి అని అన్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున, తెలంగాణ ప్రజల తరఫున ఆ వీరపుత్రులకు ఘన నివాళులర్పిస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. వారిద్దరు సిక్కుల పథానికి, ధర్మానికి అంకితమై తమ ప్రాణాలను అర్పించి చిన్న వయసులోనే అమరులైన వీరులు అని కొనియాడారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14న బాలల దినోత్సవం జరుపుకుంటాం.. అదేవిధంగా డిసెంబరు 26న వీర్ బాల్ దివస్ వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. ప్రధానమంత్రి మోడీ వీర్ బాల్ దివస్‌ను యావత్ భారతదేశానికి స్ఫూర్తిదాయకంగా నిర్వహించాలని పిలుపునిచ్చారని పేర్కొన్నారు. డిసెంబరు 2022లో సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాలు మొదటి సారిగా నిర్వహించబడ్డాయని కేంద్రమంత్రి తెలిపారు. సాహిబ్‌జాదా జోరావర్ సింగ్, సాహిబ్‌జాదా ఫతే సింగ్‌ల ధైర్యం, త్యాగాలకు నివాళి అర్పించడం జరిగిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. నవంబర్ 14 బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం.. ఆ రోజుకు బాలల దినోత్సవం జరుపుకోవడానికి సంబంధం లేదని అభిప్రాయపడ్డారు. మార్చాల్సిన అవసరం ఉంది.. డిసెంబర్ 26 చిల్డ్రన్ డే జరుపుకోవడానికి సరైన రోజని కిషన్ రెడ్డి వెల్లడించారు.



# కేడర్‌ను కాపాడుకునే యత్నం

### కూటమి ప్రభుత్వం విఫలం అయ్యిందన్న ప్రచారం

### కొత్త ఎత్తులతో ప్రజల్లోకి వెళ్లేలా వైకాపా అడుగులు

**అమరావతి,డిసెంబర్26 తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్‌లో ఆరు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ ఘోరంగా పరాజయం పాలయ్యాక ఇప్పుడు మళ్లీ తమదే అధికారం అంటూ..ఆ పార్టీ నేతలు బల్లగుద్ది చెబుతున్నారు. పార్టీ అధినేత కూడా కూటమి ప్రభుత్వానికి కాలంచెల్లిందని విమర్శలుచేస్తున్నారు. ఆరునెలల్లోనే ప్రభుత్వం అప్రతిష్టను మూటకట్టుకుందని, అన్నిరంగాల్లోనూ విఫలంఅయ్యిందని విమర్శలుచేస్తోంది. జనవరి నుంచి నియోజకవర్గాల బాట పట్టాలని వైసీపీ అధినేత జగన్ నిర్ణయించుకున్నారు. దీనికి తగ్గట్టుగానే కేడర్, లీడర్‌లను సమాయత్తం చేసేందుకు అదిగో ఎన్నికలు అన్నట్టు ప్రచారం చేస్తోంది. జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్‌లో ఉంది. దీనిపై జేపీసీ స్టడీ చేస్తోంది. అది వచ్చే పార్లమెంట్ సమావేశాలకు ఆమోదం పొందుతుంది. అది అమోదం పొంది అమల్లోకి వస్తే మాత్రం 2027లోనే ఎన్నికలు వస్తాయని వైసీపీ చెబుతోంది. అధినేత నుంచి గల్లీ లీడర్ వరకు అంతా అదే ప్రచారం చేస్తున్నారు. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్ నుంచి ఇంకా చాలా మంది వైసీపీ నేతలు తేరుకోలేక పోతున్నారు. అలాంటి తీర్పు ఎలా ఇచ్చారనే మధనపడుతున్నారు. మరికొందరు కూటమి పార్టీల్లో ఏదో పార్టీలో చేరిపోవాలనే ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే చాలా మంది ఆ పని చేశారు కూడా. కొన్ని నియోజకవర్గాల్లో ఇన్చార్జ్‌లు లేకపోవడంతో ఎవరితో నడవాలో తెలియని పరిస్థితిలో కేడర్ ఉంది. ఇలాంటి స్థితిని హ్యాండిల్ చేయలేకుంటే పార్టీకి భారీగా డ్యామేజ్ తప్పదని గ్రహించిన వైసీపీ ఇదిగో ఎన్నికలు అంటూ ప్రచారం చేస్తోంది. ఒక వేళ 2027లో ఎన్నికలు జరిగితే ఇంకా మూడేళ్లే నాలుగేళ్లే ఉందని నేతలంతా జనంలో ఉంటారని వైసీపీ ఎ÷–లాన్. కేడర్‌లో కూడా ఉత్సాహం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 151 అసెంబ్లీ స్థానాలతో దేశ చరిత్రలోనే అతి పెద్ద విజయాన్ని అందుకున్న ఆ పార్టీ ఐదేళ్లు తిరిగే సరికి 11 స్థానాలకు పరిమితం అయింది. ఈ షాక్‌లో ఉన్న కేడర్‌ను, పక్క పార్టీల వైపు చూస్తున్న లీడర్‌ను తమతో ఉంచుకునేందుకు ఎన్నికల పాట అందుకుంది. జమిలీ ఎన్నికలు 2027లోనే వస్తాయని అప్పటి కూటమిపై వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంటుందని నూరి పోస్తోంది. దీన్నే జనంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో పగ్గాలు చేపట్టి ఆరు నెలలు అవుతోంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమంగా అమలు చేస్తూ వస్తోంది. మరోవైపు పారిశ్రామికవేత్తలను రాష్ట్రంవైపు తిప్పుకునేందుకు పాట్లు పడుతోంది. అమరావతిని పట్టాలు ఎక్కిస్తోంది. హామీల అమలు విషయంలో మాత్రం కాస్త తడబాటు ఉంది. దీన్నే వైసీపీ తమకు అనుకూలంగా మార్చుకుంటోంది . ప్రజల్లో వ్యతిరేకత మరింతగా పెంచేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ మధ్య కాలంలోనే రైతులకు సంబంధించిన ధాన్యం కొనుగోలు సరిగా జరగడం లేదని ధర్నాలు చేపట్టింది. విద్యుత్ ఛార్జీలపై కూడా నిరసనలు చేసేందుకు సిద్ధమైంది. ఇలా వివిధ సమస్యలు ప్రజల్లోకి





తీసుకెళ్తూనే... గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నగదు బదిలీ పథకాలను గుర్తు చేస్తోంది. ఇప్పుడు వాటిని కూటమి ప్రభుత్వం ఆపేసిందన్న ప్రచారానికి తెరతీసింది. అందుకే అప్పట్లో జగన్ ఉండి ఉంటే అనే ప్రచారం తీసుకొచ్చింది. అది పెద్దగా వర్కౌట్ కాలేదు. నియోజకవర్గాల పునర్విభజన కంటే ముందే ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తే పార్టీ మారే వారి ఆలోచన కూడా మార్చవచ్చని చెబుతున్నారు.కూటమి హౌస్‌ఫుల్ అయినందున వైసీపీ నుంచి దూకేందుకు సిద్ధంగా ఉన్న వాళ్లు తగ్గుతారని ఎ÷–లాన్. ఇలా నలువైపులా ఆలోచించిన వైసీపీ 2027లోనే ఎన్నికలు రాబోతున్నాయని కచ్చితంగా వైసీపీ అధికారంలోకి వస్తుందని ప్రచారం చేస్తోంది. ఇప్పటి వరకు ఈ ప్రచారం ఎంపీలు, కింది స్థాయి నాయకులు మాత్రమే చేస్తూ వచ్చారు. ఇప్పుడు ఏకంగా అధ్యక్షుడు జగన్ అందుకున్నారు. పులివెందులలో పర్యటించిన జగన్ 2027లో ఎన్నికలు వస్తాయని వైసీపీ అధికారంలోకి వస్తుందని అన్నారు. అమలు చేయలేదని హామీలు ఇచ్చిన ఇప్పుడు ప్రజల వ్యతిరేకత ఎదుర్కొంటున్న చంద్రబాబు సర్కారుకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. పులివెందుల పర్యటనలో భాగంగా ఆయన కడప నేతలు, కార్పొరేటర్ల, కీలక నేతలతో సమావేశమయ్యారు. జిల్లా, రాష్ట్ర రాజకీయాలు, పార్టీ బలోపేతంపై చర్చించారు. కష్టాలు శాశ్వతం కావని.. పార్టీని అంటిపెట్టుకున్న వాళ్లకు భవిష్యత్‌లో గుర్తింపు ఉంటుందని జగన్ అన్నారు. ఇలాంటి టైంలో వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదని నేతలకు సూచించారు. దేశ చరిత్రలోనే ఎవరూ చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేశామని అన్నారు. కేవలం అబద్దాలు చెప్పలేకపోవడంతోనే ప్రతిపక్షంలో కూర్చున్నా మన్నారు జగన్. ప్రజలు వాస్తవాలు తెలుసుకుంటారని గత ప్రభుత్వంతో ఈ ప్రభుత్వం పని తీరును పోల్చి చూస్తారని అన్నారు. 2027లో జరిగే ఎన్నికల్లో కచ్చితంగా వైసీపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న సింధు దంపతులు

**తిరుమల,డిసెంబర్26తెలుగు వెలుగు:**

భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు తిరుపతిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవలే సింధు వివాహం హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయితో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెళ్లి తర్వాత కొత్త దపంతులు అమ్మవారి ఆశీస్సుల కోసం తిరుమతి వచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి సింధు–దత్త సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. పెళ్లి తర్వాత అమ్మ ఆశీస్సుల కోసం వచ్చినట్లు సింధు తెలిపారు.





## జనగణనతో పాటే కులగణన చేపట్టాలి

### బెళగావి సదస్సుల్లో రేవంత్‌రెడ్డి ప్రతిపాదన

### సీడబ్ల్యూసీ ఏకగ్రీవంగా ఆమోదం

**బెంగళూరు,డిసెంబర్26తెలుగు వెలుగు:**

జనగణనలో కులగణన చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రతిపాదనకు సీడబ్ల్యూసీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. తెలంగాణలో కులగణను చేపట్టామని, దేశవ్యాపంగా దీనిని చేపట్టాల్సి ఉందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణలో అమలు చేస్తున్నామని, అయితే దేశంలో చేపట్టే జనగణనతో పాటు దీనిని చేటపట్టాల్సి ఉందన్నారు. కర్ణాటకలోని బెలగావిలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. 'దేశంలో త్వరలో పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన జరిగితే దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల పెంపు తక్కువగా ఉండి నష్టపోయే పరిస్థితి ఉంటుంది. దీనిపై ఏఐసీసీ వ్యూహాత్మకంగా ఆలోచించాలి. నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తగా ముందడుగు వేయాలి. చట్ట సభల్లో మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ప్రవేశ పెట్టి ఒక కొలిక్కి తెచ్చాం. ఈ నేపథ్యంలో ఆ బిల్లుపై మనం ఎక్కువగా ప్రచారం చేయాల్సి ఉందన్నారు. భాజపా.. మహిళా బిల్లుతో వారికి అనుకూలంగా రిజర్వేషన్లు చేసుకునే అవకాశాలు ఉంటాయి. ఆ విషయంలో కాంగ్రెస్ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. తెలంగాణలో కులగణన దేశంలోనే మార్గదర్శిగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది చేయబోతున్న జనగణనలో దేశ వ్యాప్తంగా కులగణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేసి పోరాటం చేయాలి. ఈ విషయంలో సీడబ్ల్యూసీ ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.



## విశాఖ ఉక్కుపై మోడీ సవతితల్లి ప్రేమ

### తక్షణమే సెయిల్‌లో విలీనం చేయాలి

### కర్ణాటకపై ఉన్న ప్రేమ విశాఖపై లేదు

### పిసిసి చీఫ్ షర్మిల ఘాటు విమర్శలు

**విజయవాడ,డిసెంబర్26తెలుగు వెలుగు:**



విశాఖ ఉక్కును ఉద్ధరిస్తున్నామని కేంద్రం చెప్తున్నవన్నీ అసత్యాలేనని, స్టీల్ ఎ÷–లాంట్ మీద కేంద్రానికి ఉండేది ఎన్నటికీ సవతి తల్లి ప్రేమనేనని పిసిసిచీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. మోడీకి కన్నడ ఉక్కు మీదున్న ప్రేమ ఆంధ్రుల హక్కు మీద లేదని తీవ్ర విమర్శలు చేశారు. విశాఖ స్టీల్ ను దివాలా తీయించే ఎత్తుగడలు సాగుతూనే ఉన్నాయని,– మోడీ సన్నిహితులకు పదో పరక కింద అమ్మే కుట్రలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రైవేటీకరణ లేదు అంటూనే రూపాయి సహాయం చేయకుండా ప్లాంట్ ను మూసేసే కుట్ర కేంద్రం చేస్తుందన్నారు. కేంద్ర ఉక్కుశాఖ మంత్రి ఊఆ కుమారస్వామి ప్రాతినిధ్యం వహించే రాష్ట్రంలో కర్ణాటక స్టీల్ ప్లాంట్ కి రూ.15వేల కోట్ల సహాయం అందించి ఆ స్టీల్ ప్లాంట్ ను బ్రతికించారని అన్నారు. కేవలం 243 మంది పనిచేసే కర్ణాటక స్టీల్ ప్లాంట్ కు పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చిన కేంద్రానికి.. 26 వేల మంది పనిచేసే విశాఖ స్టీల్ ను ఆదుకోవడానికి మనసు లేదని విమర్శించారు. ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం ఉండే జెడిఎస్ రూ.15వేల కోట్లు నిధులు రాబట్టుకుంటే.. బిజెపికి ఊపిరి పోసిన టీడీపీ,– జనసేన పార్టీలు మోడీకి సలాం కొడుతున్నాయని.. 18 మంది ఎంపీలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, ముడిసరుకు కొరతతో ఉత్పత్తి తగ్గిందని, – ప్లాంట్ దివాలా తీసే స్థాయిలో ఉందని, కేంద్రం తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించి ఆదుకోవాలని కోరారు. కార్మికులు 1400 రోజులుగా ఉద్యమాలు చేస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు మోడీతో మిట్టల్ స్టీల్ గురించి చర్చ చేస్తున్నారని మండిపడ్డారు. –వైజాగ్ స్టీల్ కు కేంద్రం నిధులు ఇవ్వాలని.. ప్లాంట్ ను సెయిల్‌లో వెంటనే విలీనం చేయాలని డిమాండ్ చేశారు. 7 మిలియన్ టన్నుల ఉత్పత్తి ప్రారంభించి.. భవిష్యత్తులో 20 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం పెంచాలని సూచించారు. – ఇవి సాధించడం చేతకాకపోతే వెంటనే ఔఆం భాగస్వామ్యం నుంచి టీడీపీ, జనసేనలు తప్పుకోవాలని డిమాండ్ చేశారు.

## అల్పపీడనం ప్రభావంతో పలు ప్రాంతాల్లో వర్షం

**హైదరాబాద్,డిసెంబర్26తెలుగు వెలుగు:**

అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం మోస్తరు వర్షం కురిసింది. వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. నగరంలోని సికింద్రాబాద్, తిరుమలగిరి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, బోరబండ, కూకట్‌పల్లి, బాచుపల్లి, తార్నాక, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్ తదితర ప్రాంతాల్లో వర్షానికి జనం తడిసి ముద్దయ్యారు. వర్షానికి తోడు చలి తీవ్రత కూడా పెరగడంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.



# హిమాచాల్, కాశ్మీర్‌లపై మంచు దుప్పటి

## మంచు కారణంగా జాతీయ రహదారుల మూసివేత

## ఉత్తరాది రాష్ట్రాల్లో పెరిగిన చలిగాలులు

**న్యూఢిల్లీ,డిసెంబర్26తెలుగు వెలుగు:**

హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్, ఉత్తరాఖండ్‌లపై దట్టమైన మంచు దుప్పటి పరుచుకుంది. దట్టమైన మంచుతో పలు జాతీయ రహదారులను మూసివేసినట్లు అధికారులు ప్రకటించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులతో పాటు సుమారు 266 రహదారులు మూసివేయబడ్డాయి. మూసివేసిన 266 రహదారుల్లో సిమ్లాలో 123, లాహౌల్‌లో 36, స్పితి, కులులో 25 ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడిందని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపింది. హిమాచల్‌ప్రదేశ్‌లో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ విభాగం (ఐఎండి) 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసింది. దట్టమైన పొగమంచు ఉండే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో వారాంతంలో వర్షం, మంచు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో భారీ హిమపాతం కురిసింది. త్యుని-చక్రతా-ముస్సోరి జాతీయ రహదారిపై 30 కి.మీ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. రాష్ట్రంలోని ధరణాధర్-కోటి కనసర్ రహదారిపై భారీ మంచుతో ఢిల్లీ నుండి వచ్చిన ఇద్దరు పర్యాటకులు చిక్కుకుపోయారని స్థానిక మీడియా తెలిపింది. ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల్లోనూ దట్టమైన మంచు కమ్మేసింది. జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఇకపోతే చలి తీవ్రతతో ఉత్తర భారతం గజగజలాడుతోంది. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. జలాశయాలు గడ్డకట్టుకుపోయాయి. నీటి సరఫరా గొట్టాల్లో నీరు గడ్డకట్టేస్తోంది. శ్రీనగర్‌లో మైనస్ 7.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రెండ్రోజుల్లో ఇది మరో 2-3



డిగ్రీల వరకు తగ్గిపోతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. కశ్మీర్‌లో అత్యంత చల్లగా ఉండే 40 రోజుల కాలం ఈ నెల 21న ప్రారంభమైంది. అప్పటి నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా ఉంటున్నాయి. అమర్‌నాథ్ యాత్రకు బేస్‌క్యాంపు అయిన పహాల్గామ్‌లో మైనస్ 8.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంది. రాజస్థాన్‌లోని అనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేస్తోంది. పశ్చిమ రాజస్థాన్‌లోని పలు ప్రాంతాలకు అత్యంత చల్లని రోజుగా బుధవారం నిలిచిపోయింది. పంజాబ్, హరియాణాల్లోనూ శీతల గాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దిల్లీని పొగమంచు కప్పేసింది. దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజామున 9.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంచు దట్టంగా కురుస్తూ.. 100 మీటర్ల దూరంలో ఉన్న వాహనాలు కూడా కన్పించని పరిస్థితి నెలకొంది. దీంతో పలు విమానాలు, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లింది. వాయు నాణ్యతా సూచీ (ఏక్యూఐ) 334గా నమోదైంది.

# చలితో ఉత్తరాది గజగజ

## దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

## రోడ్లపై మంచు దుప్పటి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 26 తెలుగు వెలుగు:**

జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.



# ఎమ్మెల్యేపై కోడిగుడ్లతో దాడి

**బెంగళూరు, డిసెంబర్ 26 తెలుగు వెలుగు:**

కర్ణాటక మాజీ మంత్రి, రాజరాజేశ్వరి నగర్ ఎమ్మెల్యే, బీజేపీ నేత మునిరత్న నాయుడిపై కొందరూ గుర్తు తెలియని వ్యక్తులు కోడిగుడ్లతో దాడి చేశారు. అత్యాచారం కేసులో అరెస్ట్ అయ్యి మునిరత్న బెయిల్ మీద బయటకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే నేడు వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా.. లక్ష్మీనగర్‌లో నిర్వహించిన వేడుకలో మునిరత్న పాల్గొన్నారు. ఈ వేడుక అనంతరం మునిరత్నం తిరిగి వెళుతుండగా.. కొందరు వ్యక్తులు అతడిపై గుడ్లతో దాడి చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. మరోవైపు ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మునిరత్న స్పందిస్తూ.. కర్నాటక డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ అతని తమ్ముడు నన్ను చంపడానికి కుట్ర పన్నారని ఆరోపించాడు.



# రేవంత్‌కు సోఫా పంపాల్సిందే

## ఎక్స్ వేదికగా అంబటి సెటైర్లు

**గుంటూరు,డిసెంబర్26తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలపై తరచూ విమర్శలు చేసే వైసీపీ నేత అంబటి రాంబాబు ఈసారి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు. సినీ ప్రముఖులు ఆయనతో భేటీ అయిన టైంలో ఓ సెటైరిక్ పోస్టు పెట్టారు. ఎక్స్ వేదికగా పూర్తి పరిష్కారానికి 'సోఫా' చేరాల్సిందేనంటూ రాసుకొచ్చారు. పుష్ప-2లో 'సోఫా' సీన్స్ ఉంటాయి. తనకు వ్యతిరేకంగా ఉన్న వాళ్లను కొనేందుకు, తనకు అనుకూలంగా పని చేసే వాళ్లకు పుష్పరాజ్ 'సోఫా' పంపిస్తుంటారు. అందులో భారీ స్థాయిలో డబ్బు ఉంచి పంపిస్తుంటారు. అదే అంశాన్ని అంబటి రాంబాబు ప్రస్తావించారు. అంటే డబ్బులు ఇస్తే సినిమా ఇండస్ట్రీ సమస్యలు పరిష్కరిస్తామంటూ అర్థం వచ్చేలా ఆయన ఈ ట్వీట్ చేశారు. సంధ్య థియేటర్ కేసులో మొదటి నుంచి అల్లు అర్జున్‌ను వైసీపీ వెనకేసుకొచ్చింది. అల్లు అర్జున్‌ను అనవసరంగా రేవంత్ ప్రభుత్వం అరెస్టు చేసిందని ఆరోపించింది. ఇందులో ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పాత్ర ఉందని విమర్శలు కూడా చేసింది.



# ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవలో అంతరాయం

## అసహనం వ్యక్తం చేసిన ప్రయాణికులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 26 తెలుగు వెలుగు:**

రైల్వే టికెట్ల బుకింగ్ కోసం ఏర్పాటైన ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. మెయింటెనెన్స్ కారణంగా సర్వర్ డౌన్ అయ్యింది. ఫలితంగా గురువారం ఉదయం కొన్ని గంటల పాటు ఐఆర్‌సీటీసీ సేవలు నిలిచిపోయాయి. ఉదయం తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో ఈ సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ఓపెన్ అవ్వట్లేదని పలువురు యూజర్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాము రైలు ప్రయాణ టికెట్లు బుక్ చేసుకోలేక పోతున్నామంటూ పేర్కొంటున్నారు. ఈ సమస్యపై ఐఆర్‌సీటీసీ స్పందించింది. మెయింటెనెన్స్ కారణంగా ఈటికెట్ సేవలు అందుబాటులో లేవని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. టికెట్ రద్దు చేసుకోవడానికి, ఫైల్ టీడీఆర్ కోసం కస్టమర్ కేర్ నెంబర్ 14646, 08044647999, 08035734999కు ఫోన్ చేయాలని సూచించింది. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం కలగడం ఈ నెలలో ఇది రెండో సారి. రెండు వారాల క్రితం కూడా ఇదే సమస్య తలెత్తిన విషయం తెలిసిందే. అప్పుడు కూడా తత్కాల్ బుకింగ్ సమయంలోనే సమస్య తలెత్తింది. తరచూ ఇలాంటి సమస్యల కారణంగా ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.




# కూటమి తప్పుడు ప్రచారం వల్లే ఓడాం

## జైల్లో పెట్టుకుంటావా పెట్టుకో...చూసుకుంటాం

## పార్టీ సమావేశంలో మాజీమంత్రి రోజా సవాల్

**నగరి,డిసెంబర్26తెలుగు వెలుగు:**



ఎన్నికల్లో తప్పులు చేసి మనం ఓడిపోలేదు.. కూటమి ప్రభుత్వ తప్పుడు ప్రచారం వల్ల ఓడిపోయాం అని మాజీమంత్రి, నటి రోజా అన్నారు. ఈసారి కచ్చితంగా మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అని పార్టీ శ్రేణులకు ఆమె ధైర్యం చెప్పారు. ఈ మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలక నేత ఆర్కే రోజా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం నగరిలో జరిగిన వైఎస్సార్ సిపి పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఏపీ సిఎం చంద్రబాబునుద్దేశించి 'జైల్లో పెడతావా..? పెట్టుకో.. కేసులు పెడతావా? పెట్టుకో.. ఉద్యోగాలు తీసేస్తావా తీసేసెయ్..! ' అని సవాల్ విసిరారు. మళ్లీ మా ప్రభుత్వం వస్తుంది.. వడ్డీతో సహా తిరిగి ఇస్తామని' ఆమె కూటమి ప్రభుత్వాన్ని ఆమె హెచ్చరించారు. ఈ ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు పడ్డ కార్యకర్తల పేర్లను గుడ్ బుక్‌లో రాసి పెట్టుకుంటాం.. వారిని గుర్తుపెట్టుకుంటామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగస్తులందరూ ఎగిరెగిరి పడ్డారు.. మన ప్రభుత్వాన్ని దించేంతవరకు ఉద్యోగులందరూ కంకణం కట్టుకొని పనిచేశారు. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో వారే నరకయాతన అనుభవిస్తున్నారు. పవన్ కల్యాణ్‌కు, చంద్రబాబుకు, లోకేష్ కు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. ఏపీ యువతకు ఉద్యోగాలు రాలేదు రోజా ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆమె.. మనం తప్పులు చేసి ఓడిపోలేదు.. ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ఆలీబాబా ఆరడజను దొంగల్లా మారిందని విమర్శించారు. ఏపీ ప్రజలకు నరకం అంటే ఎంటో కూటమి ప్రభుత్వం చూపిస్తుందన్నారు.. జగన్‌ను ఓడించి తప్పుచేశామని ప్రజలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.. పశ్చాత్తాప పడుతున్నారని వ్యాఖ్యానించారు.. సంపద సృష్టిస్తా అని చెప్పిన చంద్రబాబు అప్పుల మీద అప్పులు సృష్టిస్తున్నారు? ఎన్నికల ప్రచారంలో పచ్చ చొక్కాలు వేసుకుని, పచ్చ చీరలు కట్టుకుని నీకు 15 వేలు నీకు 15 వేలు అంటూ టిడిపి నేతలు అబద్ధాలు చెప్పారని ఆమె మండిపడ్డారు. జగన్ బిజినెస్ మాన్ గా, పార్టీ అధినేతగా, ఫ్యామిలీ మెన్ గా సక్సెస్ అయిన వ్యక్తి అని ఆమె అభివర్ణించారు. మరోవైపు పార్టీ కీలక నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉద్దేశించి మన పార్టీలోని కొందరు చేసిన దిగజారుడు రాజకీయాల వల్ల ఎప్పుడూ అత్యధిక స్థానాలు గెలిచే జిల్లాలో ఈసారి గెలవలేకపోయామన్నారు. వచ్చే ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా భుమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కుప్పంతో సహా 14 స్థానాలను గెలుస్తామని రోజా ధీమా వ్యక్తం చేశారు.

# నో బెన్‌ఫిట్ షోస్

## నో..టిక్కెట్ రేట్స్ హైక్

## తేల్చేసిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్26తెలుగు వెలుగు:**



అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన మేరకు ఇకపై రిలీజయ్యే సినిమాలకు బెన్ఫిట్ షోలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు కూడా ఉండబోదని స్పష్టం చేశారు. తాను అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడే ఉన్నానని చెప్పారు. శాంతి భద్రతల విషయంలో రాజీ ఉండబోదని తేల్చి చెప్పారు. దీంతో ఇకముందు తెలంగాణ సినిమాల విడుదల సమయంలో ఇష్టం వచ్చినట్లుగా షోలు వేసి, అధిక డబ్బులు వసూలు చేసే ఆగత్యం ఉండదు. చిన్న థియేటర్లు ఇది లబ్ది చేకూర్చనుంది. సామాన్యుడికి కూడా సినిమా చూసే భాగ్యం కలుగనుంది. సంక్రాంతి సినిమాల నుంచే ఇది ప్రారంభం కానుంది. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డితో సినీ నిర్మాతలు, దర్శకులు, ముఖ్యులతో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజు సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో సీఎం క్లారిటీ ఇచ్చారు. సినీ పరిశ్రమకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని చెబుతూనే.. ఇకపై బౌన్సర్ల విషయంలోనూ కఠినంగా ఉంటామని సీఎం తెలిపారు. సంధ్య థియేరట్ లో చోటు చేసుకున్న ఘటనపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్లే తమ ప్రబుత్వం ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుందని చెప్పారు. ఇకప ఫ్యాన్స్ ను కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని అన్నారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా, మహిళా భద్రతపై క్యాంపెయిన్ చేయాలని సూచించారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో వ్యవహరించాలని సూచించారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజాన్ని సినీ పరిశ్రమ ప్రమోట్ చేయాలన్నారు. ముఖ్యమంత్రితో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నిర్వహించిన భేటీకి 50 మంది సినీ ప్రముఖులు హాజరయ్యారు. 21 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు ఉన్నారు. నిర్మాతల్లో అల్లు అరవింద్, సురేశ్ బాబు, కె ఎల్ నారాయణ, దామోదర్, బీవీఎస్ఎన్ ప్రసాద్, చినబాబు, దానయ్య, కిరణ్, రవి, స్రవంతి రవి కిషోర్, నాగబాబు, టీజీ విశ్వప్రసాద్, ప్రసన్న, యూవీ వంశీ, సుధాకర్ రెడ్డి, నాగవంశీ, సునీల్ - అనుపమ, గోపీ ఆచంట, సి.కల్యాణ్, రమేశ్ ప్రసాద్, భరత్ భూషణ్ ఉన్నారు. దర్శకుల్లో రాఘవేంద్రరావు, కొరటాల శివ, త్రివిక్రమ్, అనిల్ రావిపూడి, ప్రశాంత్ వర్మ, సాయి రాజేశ్, వంశీ పైడిపల్లి, హరీశ్ శంకర్, వీర శంకర్, బాబీ, వేణు శ్రీరామ్, వేణు యెల్దండి, విజయేందప్రసాద్‌తోపాటు నటులు నాగార్జున, వెంకటేశ్, వరుణ్ తేజ్, సాయిధరమ్ తేజ్, కల్యాణ్ రామ్, శివ బాలాజీ, అడివి శేష్, నితిన్, కిరణ్ అబ్బవరం, సిద్ధూ జొన్నలగడ్డ, రామ్ పోతినేని ఈ సమాశానికి హాజరయ్యారు. మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ నుంచి ముఖ్యులెవరూ ఈ చర్చలకు రాకపోవడం గమనార్హం. చిరంజీవి గానీ, నాగేంద్రబాబు హాజరు కాలేదు. అయితే నాగబాబు కుమారుడు వరుణ్ తేజ్, చిరంజీవి మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మాత్రమే హాజరయ్యారు. సినిమా టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోలు అనేది చాలా చిన్న అంశం అని నిర్మాత దిల్ రాజు అన్నారు. హైదరాబాద్ లో ఇతర భాషల షూటింగ్ లు జరుగు తున్నాయి. ఇపుడు వరల్డ్ హాలీవుడ్ సినిమా షూటింగ్ లు జరగాలని సీఎం అన్నారు. 15 రోజుల్లో మీటింగ్ ఏర్పాటు చేసుకొని సీఎం కి రిపోర్ట్ ఇస్తాం అని అన్నారు.

# 10 నుండి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనం

## వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక కౌంటర్ల ద్వారా టిక్కెట్ల విక్రయం

**తిరుమల,డిసెంబర్26తెలుగు వెలుగు:**

తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి తిరుపతి, తిరుమలలో సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు జారీ చేయనున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. జనవరి 10, 11, 12వ తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటల నుండి 1.20 లక్షల టోకెన్లు భక్తులకు జారీ చేస్తామని, తదుపరి రోజులకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లు జారీ చేస్తామని ఈవో తెలిపారు. తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి, భూదేవి కాంప్లెక్స్, జీవకోన హైస్కూల్, ఇందిరా మైదానం , శ్రీనివాసం, విష్ణునివాసం, బైరాగిపట్టెడలోని రామానాయుడు స్కూల్, ఎంఆర్ పల్లి స్కూల్‌లతో పాటు తిరుమలలో బాలాజీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో తిరుమల స్థానికుల కొరకు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు తమ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలని, టోకెన్లు పొందిన భక్తులకు ఈసారి వారి ఫోటో గుర్తింపుతో కూడిన స్లిప్‌లను జారీ చేస్తామని తెలిపారు. టోకెన్లు లేని భక్తులకు ఈ 10 రోజులలో శ్రీవారి దర్శనం ఉండదని తెలిపారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని, వేచి ఉండే భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో ఏర్పాటు చేస్తున్న కౌంటర్ల కేంద్రాలను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, టీటీడీ జేఈవో గౌతమి, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌లతో కలిసి ఈవో తనిఖీ చేశారు. ఈవో వెంట సీఈ సత్యనారాయణ, ఎస్ఈ వెంకటేశ్వర్లు, మనోహర్, ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషారెడ్డి, తదితర టీటీడీ అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.



# ఎల్లమ్మలో నాయికగా సాయిపల్లవి



తెలుగు వెలుగు ప్రతినిధి

సినిమాల ఎంపికలో సాయిపల్లవి చాలా సెలెక్టివ్‌గా ఉంటుంది. కథలో కొత్తదనంతో పాటు ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ ఉంటేనే అంగీకరిస్తుంది. అందుకే ఆమె ఒప్పుకునే సినిమాల గురించి ప్రేక్షకులు ఆసక్తిని కనబరుస్తారు. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తెలుగులో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..'బలగం' చిత్రంతో విమర్శకుల ప్రశంసలందుకున్నారు. దర్శకుడు వేణు యెల్దండి. ఆయన తన తదుపరి చిత్రంగా 'ఎల్లమ్మ'ను తెరకెక్కించబోతున్నారు. నితిన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి దిల్‌రాజు నిర్మాత. తెలంగాణ నేపథ్య కథాంశమిది. ఇందులో కథానాయిక పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది. ఈ కథ సాయిపల్లవికి బాగా నచ్చడంతో వెంటనే అంగీకరించిందట. అయితే ఈ వార్తలో వాస్తవమేమిటో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ప్రస్తుతం సాయిపల్లవి 'తండేల్' చిత్రంలో నటిస్తున్నది. ఫిబ్రవరిలో ఈ సినిమా విడుదలకానుంది. అనంతరం 'ఎల్లమ్మ' సినిమా పట్టాలెక్కుతుందని సమాచారం.

# సీఎంను సత్కరించిన అక్కినేని నాగార్జున

## చాలా రోజుల తరువాత కలిసిన ఇద్దరు



తెలుగు వెలుగు ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖుల భేటీకి సంబంధించి ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చడంతో పాటు తన ఫ్యామిలీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై కొన్నిరోజులుగా కోపంగా ఉన్న అగ్ర నటుడు నాగార్జున నేడు రేవంత్ రెడ్డితో భేటీ అయ్యాడు. మెగాస్టార్ చిరంజీవి ఈ సమావేశానికి దూరంగా ఉంటే.. నాగార్జున హాజరవడం ఆసక్తి రేపుతోంది. అయితే నాగార్జున రావాడమే కాకుండా రేవంత్ రెడ్డిన శాలువతో సత్కరించాడు. దీంతో ఎన్ కన్వెన్షన్ వివాదంకు సంబంధించి నాగార్జున సైలెంట్ అయ్యాడా అని వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే అక్కినేని ఫ్యామిలీని కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగార్జున వెళ్లి కలవడం ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఈ భేటీలో ఇండస్ట్రీకి సంబంధించి నాగార్జున పలు సూచనలు ఇచ్చినట్లు తెలుస్తుంది. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్ ఉండాలని.. ప్రభుత్వం కేపిటల్ ఇన్సెంటీవ్స్ ఇస్తేనే పరిశ్రమ ఎదుగుతుందని.. హైదరాబాద్ వరల్డ్ సినిమా కేపిటల్ కావలన్నది మా కోరిక అని నాగార్జున తెలిపినట్లు సమాచారం. అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల్చివేసిన విషయం తెలిసిందే. హైడ్రా కూల్చివేతలో భాగంగా.. చెరువును కబ్జా చేశారంటూ నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చారు. అయితే దీనిపై నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ హైకోర్టులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేసు కూడా వేశారు. అలాగే దీనిపై మాట్లాడుతూ.. నేను ఏ చెరువును ఆక్రమించి కట్టలేదు. ఈ విషయంలో న్యాయం దొరికేవరకు పోరాడతాను అంటూ నాగార్జున ప్రకటించాడు.

# నిర్దోషిగా బయటకు వస్తా

## జానిమాస్టర్

తెలుగు వెలుగు ప్రతినిధి

లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్ మీద బయటకు వచ్చిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై పోలీసులు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై జానీ మాస్టర్ క్లారిటీ ఇచ్చాడు. మీడియాలో వస్తున్న వార్తలు అబద్ధం. న్యాయస్థానంపై నాకు నమ్మకం ఉంది. న్యాయస్థానంలో న్యాయం ఉంది కాబట్టే ఈరోజు ఇలా నేను బయటకు వచ్చి నా పని నేను చేసుకుంటున్నాను అని పేర్కొన్నారు. నా మనసుకు తెలుసు ఏం జరిగిందని.. ఆ దేవుడికి తెలుసు. నా విషయంలో తీర్పును న్యాయం స్థానం నిర్ణయిస్తుంది. న్యాయస్థానం నుంచి నేను నిర్దోషిగా బయటికి వస్తాను. ఆరోజు అందరి ముందుకు వచ్చి మాట్లాడుతాను. నేను ఇప్పుడు నిందితుడిని మాత్రమే. నాకు తెలిసింది ఒక్కటే విద్య. డాన్స్‌తో మిమల్ని ఎంటర్‌టైన్ చేయడం. మీ అందరి దీవెనల వల్లనే నేను ఇప్పుడు ఈ స్థానంలో ఉన్నాను.. మీ అందరిని అలరించడానికి కష్టపడతాను.. మీ ప్రేమ ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను అని ఆయన చెప్పుకొచ్చారు.



# ప్రేక్షకుల ముందుకు వస్తున్న అనగనగా ఒక రాజు

## నవీన్ పొలిశెట్టి ప్రీవెడ్డింగ్ వీడియో రిలీజ్

తెలుగు వెలుగు ప్రతినిధి

జాతి రత్నాలు, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ సినిమాలతో హీరోగా సూపర్ బ్రేక్ అందుకోవడమే కాకుండా.. తన ఫ్యాన్ బేస్‌ను అమాంతం పెంచేసుకున్నాడు నవీన్ పొలిశెట్టి. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత నవీన్‌పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు. చాలా రోజుల తర్వాత నవీన్ పొలిశెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రీ వెడ్డింగ్ వీడియో లాంచ్ చేశారు మేకర్స్. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.



# నాకు సీఎం అయ్యే అవకాశం వచ్చింది... కానీ తిరస్కరించా

## సోనుసూద్

తెలుగు వెలుగు ప్రతినిధి

బాలీవుడ్ స్టార్ నటుడు, రియల్ హీరో సోను సూద్. కరోనా కష్టకాలంలో తన పెద్ద మనసు చాటుకున్న విషయం తెలిసిందే. ఎంతో మందికి తనవంతు సాయం చేసి రియల్ హీరోగా పేరు తెచ్చుకున్నారు. ఆ సమయంలో నెటిజన్లు సైతం సోనూని దేవుడిలా ట్రీట్ చేశారు. ఈ క్రమంలో సోను సూద్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తారన్న ప్రచారం కూడా జరిగింది. ఆ ప్రచారంపై సోను సూద్ తాజాగా స్పందించారు. మూవీ ప్రొమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోను సూద్ మాట్లాడుతూ.. కొవిడ్ సమయంలో ప్రజలకు సాయం చేసినందుకు గానూ తనకు సీఎం, డిప్యూటీ సీఎం, రాజ్యసభ సభ్యుడు అయ్యే అవకాశాలు వచ్చాయని తెలిపారు. అయితే, ఆ అభ్యర్థనలను తాను సున్నితంగా తిరస్కరించినట్లు చెప్పుకొచ్చారు. 'నాకు సీఎం ఆఫర్ వచ్చింది. నేను నిరాకరించడంతో డిప్యూటీ సీఎంని చేస్తానని చెప్పారు. జాతీయ నాయకులు నాకు రాజ్యసభ సీటు కూడా ఆఫర్ చేశారు. అయితే, ఆ ఆఫర్లను నేను తిరస్కరించాను. స్వేచ్ఛను కోల్పోవడం నాకు ఇష్టం లేదు. అందుకే రాజకీయాలకు దూరంగా ఉండాలని అనుకుంటున్నా' అని ఈ రియల్ హీరో తెలిపారు. ప్రజలు రెండు కారణాల వల్ల రాజకీయాల్లోకి వస్తారని సోను సూద్ అభిప్రాయం వ్యక్తం చేశారు. 'ప్రజలు రెండు కారణాల వల్ల రాజకీయాల్లోకి వస్తారు. ఒకటి డబ్బు సంపాదించడం కోసం లేదా అధికారం కోసం. వాటిలో దేనిపైనా నాకు ఆసక్తి లేదు. ప్రజలకు సాయం చేయడం కోసం రాజకీయాల్లోకి రావాలనుకుంటే.. అది నేను ఇప్పటికే చేస్తున్నాను' అని పేర్కొన్నారు.



# క్రైమ్ థ్రిల్లర్‌గా వస్తున్న నాని

తెలుగు వెలుగు ప్రతినిధి

నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. సక్సెస్‌ఫుల్ 'హిట్' సినిమా ఫ్రాంఛైజీలో వస్తున్న మూడో చిత్రమిది. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. శ్రీనిధిశెట్టి కథానాయిక. ప్రస్తుతం కశ్మీర్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నది. క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో నాని.. అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా కనిపించనున్నారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో నాని ట్కస్టైలిష్ లుక్స్‌తో కనిపిస్తున్నారు. కశ్మీర్ షెడ్యూల్‌లో యాక్షన్ ఘట్టాలను తెరకెక్కిస్తున్నామని, ఇవి సినిమాలో హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ తెలిపారు. వచ్చే ఏడాది మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జే మేయర్, రచన-దర్శకత్వం: శైలేష్ కొలను.



Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690